


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 5 సంచిక: 35, పేజీలు - 08

బుధవారం, జులై 9, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## ఎర్ర సముద్రంలో లేజర్ దాడి

**- చైనాపై జర్మనీ ఆరోపణలు**



బెర్లిన్ (ప్రశ్న న్యూస్) ఎర్ర సముద్రంలో కొత్త ఉద్రిక్తతలు మొదలయ్యాయి. తమ నిఘా విమానాన్ని చైనాకు చెందిన యుద్ధనౌక లేజర్‌తో లక్ష్యంగా చేసుకుందని జర్మనీ సంచలన ఆరోపణలు చేసింది.

2లో..

## బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ సురక్షితమైనదే

**- పార్లమెంటరీ ప్యానెల్ ముందు ఎయిరిండియా వాదన**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిన అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై దర్యాప్తులో కీలక ముందడుగు పడింది. ఈ దుర్ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) తన ప్రాథమిక నివేదికను మంగళవారం కేంద్ర

2లో..



## ట్రంప్ ఎఫెక్ట్.. పెరగనున్న వీసా ఫీజులు




**- 250 డాలర్ల 'వీసా ఇంటిగ్రిటీ ఫీజు' తప్పనిసరి**

న్యూయార్క్ (ప్రశ్న న్యూస్) అమెరికాలో విద్య, ఉద్యోగం, పర్యటన కోసం వెళ్లాలనుకునే వారికి ఇది కొంత భారంగా పరిణమించనుంది. అమెరికా ప్రభుత్వం తాజాగా నాన్-ఇమిగ్రెంట్ వీసాలపై 'వీసా ఇంటిగ్రిటీ ఫీజు' పేరుతో కొత్త రుసుమును ప్రవేశపెట్టింది. ఇటీవల ఆమోదం పొందిన 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు'

2లో..

# బాహుబలి బలంతో కాంగ్రెస్ క్యాడర్

## - సర్పంచ్ ఎన్నికలకు సై



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ కాంగ్రెస్‌లో పదవుల జోష్ కనిపిస్తోంది. సమర్థవంతమైన నాయకత్వానికి బాధ్యతలు అప్పగించి క్షేత్రస్థాయిలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయానికి ఆ పార్టీ పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించినట్టు తెలుస్తోంది. ఇటీవల తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)లో వైస్-ప్రెసిడెంట్లు, జనరల్ సెక్రటరీలు, జిల్లా ఇన్‌చార్జ్‌ల నియామకాలతో పార్టీలో కొత్త ఊపు సంతరించుకుంది. ఈ నియామకాలు కేవలం పదవుల భర్తీ కోసం మాత్రమే కాకుండా, పార్టీ కోసం దశాబ్దాలుగా కష్టపడిన నాయకులకు గుర్తింపు ఇవ్వడం, సామాజిక న్యాయాన్ని పార్టీ పదవుల్లో అమలు చేసి చూపడం, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి జరిగినట్టు టీపీసీసీ వర్గాలు చెబుతున్నాయి.

### టీపీసీసీలో కొత్త ఆరంభం

గత అసెంబ్లీ ఎన్నికల్లో విజయం, లోక్‌సభ ఎన్నికల్లో గణనీయంగా సీట్లు పెంచుకున్న కాంగ్రెస్ తదుపరి స్థానిక సంస్థల ఎన్నికల్లో తన ఆధిపత్యాన్ని ప్రదర్శించేందుకు క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపై దృషిసారించింది. అందులో భాగంగా ముందుగా టీపీసీసీ కొత్త కార్యవర్గ కూర్పును ప్రకటించింది. 27 మంది వైస్-ప్రెసిడెంట్లు, 69 మంది జనరల్ సెక్రటరీలతో జంబో కమిటీని ఏఐసీసీ ప్రకటించింది. ఈ నియామకాల్లో సామాజిక న్యాయం ఒక కీలక అంశంగా ఉంది. 70 శాతం మందిని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల నుంచి ఎంపిక చేసింది. పార్టీలో సీనియర్లతోపాటు యువకులకు కూడా అందలమెక్కించింది. మరోవైపు జూలై 7న ఉమ్మడి జిల్లాల వారీగా 10 మంది నేతలను ఇంచార్జ్‌లుగా నియమించారు. స్థానిక నాయకత్వాన్ని బలోపేతం చేయడంతో పాటు, రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీని సమర్థవంతంగా నడిపించే బాధ్యతను పార్టీ వీరికి అప్పగించింది.

### సామాజిక న్యాయ సమరభేరి కీలక పరిణామం

2లో..

## భారత్ అధ్యక్షతన బ్రిక్స్ కొత్త రూపాన్ని సంతరించుకుంటుంది

**- ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు**



రియో డి జనీరో (ప్రశ్న న్యూస్) బ్రెజిల్ లోని రియో డి జనీరోలో జరిగిన 17వ బ్రిక్స్ సమ్మిట్ లో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మన దేశ అభిప్రాయాన్ని స్పష్టం చేశారు. భారతదేశానికి బ్రిక్స్ అధ్యక్ష పదవి వచ్చినప్పుడు, 'సహకారం, స్థిరత్వం కోసం బలం, ఆవిష్కరణ' అనే కొత్త ఆలోచనతో ముందుకు సాగుతామన్నారు. బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'భారతదేశం అధ్యక్షతన జరిగే బ్రిక్స్ సదస్సు గ్లోబల్ సౌత్ కు ప్రాధాన్యతనిస్తుంది. బ్రిక్స్ అంటే సహకారం, స్థిరత్వం కోసం స్థితిస్థాపకత. సరికొత్త ఆవిష్కరణలు చేయడం' అని ఆయన అన్నారు.

2లో..

## ఢిల్లీలో పాత వాహనదారులకు ఊరట

**- ఇంధనంపై నిషేధం నవంబర్‌కు వాయిదా**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశ రాజధాని ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లో (ఎన్‌సీఆర్) కాలం చెల్లిన వాహనాల యజమానులకు కేంద్ర వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ (సీఏక్యూఎం) తాత్కాలికంగా ఊరట కల్పించింది. పాత వాహనాల్లో ఇంధనం నింపడాన్ని నిషేధిస్తూ జారీ చేసిన ఆదేశాల

2లో..



## సీఎం రాకున్నా పర్లేదు, మంత్రులైనా చర్చకు రావాలి

- ప్రెస్‌క్లబ్ వద్ద కేటీఆర్
- రైతు సంక్షేమంపై చర్చకు సిద్ధమంటూ ప్రెస్ క్లబ్‌కు కేటీఆర్
- ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చడం లేదని విమర్శ
- అసెంబ్లీలో మైక్ ఇస్తే అక్కడే మాట్లాడతామన్న కేటీఆర్

2లో..




## ప్రశాంతి రెడ్డిపై వైసీపీ నేత వ్యాఖ్యలు అభ్యంతరకరం

**- చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్న పవన్ కళ్యాణ్**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీవ్రంగా ఖండించారు. కోవూరు మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి ఇదివరకు పలుమార్లు వేమిరెడ్డిపై ఆయన భార్య ప్రశాంతి రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

2లో..

## సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తాం

- ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై సీఎం చంద్రబాబు స్పష్టత
- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 నుంచి పథకం ప్రారంభం
- ఉచిత ప్రయాణం కేవలం జిల్లా పరిధిలోనేనని కీలక వెల్లడి
- శ్రీశైలం పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన
- సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లని వ్యాఖ్య



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం శ్రీశైలం జలాశయం నాలుగు గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. అనంతరం కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు చాలా సంతోషకరమైన రోజని, జూలై మొదటి వారంలోనే శ్రీశైలం జలాశయం నిండటం శుభసూచకం అని ఆయన అన్నారు. నీటి వినియోగదారులతో సమావేశమైన ఆయన రాయలసీమ అభివృద్ధి గురించి మాట్లాడారు. రాయలసీమను రతనాల సీమగా మార్చడమే తన లక్ష్యం అని ఆయన అన్నారు. రాయలసీమ ఒకప్పుడు రాళ్ల సీమని, ఇప్పుడు కాదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గురించి సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టత ఇచ్చారు. ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీలో ఫ్రీ బస్సు పథకం అమలు చేయనున్నట్టు ఉద్ఘాటించారు. అయితే, ఈ ఉచిత బస్సు ప్రయాణం జిల్లాలకు మాత్రమే పరిమితమని క్లారిటీగా చెప్పేశారు. జిల్లాలో ఎక్కడ నుంచి ఎక్కడికైనా ఆర్టీసీలో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని సీఎం తెలిపారు. ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

2లో..

## విశాఖను జీసీసీ రాజధానిగా మారుస్తాం

- ఏపీ ప్రభుత్వంతో కీలక అవగాహన ఒప్పందం
- మధురవాడ ఐటీ క్లస్టర్‌లో అత్యాధునిక క్యాంపస్ నిర్మాణం
- రాబోయే ఐదేళ్లలో 10,000 మందికిపైగా ఉద్యోగాలు




అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చాలన్న ప్రభుత్వ లక్ష్యంలో మరో కీలక ముందడుగు పడింది. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల అభివృద్ధికి ఊతమిస్తూ, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ల (జీసీసీ) ఏర్పాటులో ప్రపంచ ప్రఖ్యాతి పొందిన ఏఎన్ఎస్ఆర్ (ఏఎన్ఎస్ఆర్) సంస్థ విశాఖపట్నంలో భారీ క్యాంపస్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. మధురవాడ ఐటీ క్లస్టర్‌లో అత్యాధునిక జీసీసీ ఇన్నోవేషన్ క్యాంపస్‌ను స్థాపించేందుకు

2లో..

## బీఆర్ఎస్ నేతలు అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారు

- మహబూబాబాద్‌లో రూ.295 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- అసెంబ్లీకి రమ్మంటే ప్రెస్ క్లబ్‌కు వెళ్తున్నారని భట్టి విమర్శ
- ఆ అహంకారం వల్లే లోక్‌సభలో బీఆర్ఎస్‌కు సున్నా
- లక్ష కోట్లతో బీఆర్ఎస్ పాలకుల విఫల యత్నంపై ఫైర్

2లో..



## రైతుల కన్నీరు తుడవండి

**- నడ్డాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి**



**న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జె.పి. నడ్డాను కోరారు. మంగళవారం ఢిల్లీలోని కేంద్ర మంత్రి అధికారిక నివాసంలో జరిగిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ విజ్ఞప్తి చేశారు. వానా కాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్-జూన్ నెలల మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, కేవలం 3.07 లక్షల మెట్రిక్

2లో..

## బతుకమ్మ కుంట చెరువు సుందరీకరణ పనులు

- పూర్తిగా మారిపోతున్న రూపు రేఖలు
- హైడ్రా కమిషనర్‌కు స్థానికులు ధన్యవాదాలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ అంబర్‌పేట్‌లోని చారిత్రక బతుకమ్మ కుంట చెరువుకు సంబంధించిన వివాదం ఎట్టకేలకు ఒక కొలిక్కి వచ్చింది. దశాబ్దాలుగా ఆక్రమణలు, న్యాయపరమైన చిక్కులతో అనామకంగా పడి ఉన్న ఈ చెరువును హైడ్రా పరిరక్షించింది. అత్యద్భుతంగా తీర్చిదిద్దుతోంది. సరస్సు పునరుద్ధరణ పనులు పూర్తి స్థాయిలో జరుగుతున్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి చెరువు పునరుద్ధరణ పనులు పూర్తవుతాయి అని హైడ్రా వెల్లడించింది. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హైడ్రాకు, కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు ధన్యావాదాలు చెబుతున్నారు.

2లో..

# ఎర్ర సముద్రంలో లేజర్ దాడి

ఈ ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తం చేసిన జర్మనీ, తమ దేశంలోని చైనా రాయబారిని పిలిపించి వివరణ కోరింది. ఈ చర్య ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేసింది. జర్మనీ రక్షణ మంత్రిత్వ శాఖ కథనం ప్రకారం, ఈ నెల ప్రారంభంలో ఈ ఘటన జరిగింది. హూతీ తిరుగుబాటుదారుల దాడుల నుంచి వాణిజ్య నౌకలను కాపాడేందుకు యూరోపియన్ యూనియన్ (ఈయూ) నిర్వహిస్తున్న 'ఆస్పైడ్స్' మిషన్‌లో భాగంగా జర్మనీ విమానం గస్తీ కాస్తోంది. ఈ సమయంలో చైనా యుద్ధనౌక ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా తమ విమానంపైకి లేజర్‌ను ప్రయోగించింది. దీంతో అప్రమత్తమైన పైలట్లు, ముందు జాగ్రత్త చర్యగా మిషన్‌ను అర్థాంతరంగా నిలిపివేసి జిబౌటీలోని స్థావరానికి విమానాన్ని సురక్షితంగా తీసుకువచ్చారు. ఈ ఘటనలో విమాన సిబ్బందికి ఎలాంటి హాని జరగలేదని అధికారులు తెలిపారు."చైనా చర్య సిబ్బంది భద్రతకు, మిషన్ కార్యకలాపాలకు ప్రమాదం కలిగించేలా ఉంది. లేజర్‌ను ఉపయోగించడం ద్వారా, చైనా యుద్ధనౌక మా సిబ్బందికి, విమానానికి ప్రమాదం తలపెట్టేందుకే సిద్ధపడింది" అని జర్మనీ రక్షణ శాఖ ప్రతినిధి ఒకరు వ్యాఖ్యానించారు. ఆస్పైడ్స్ మిషన్ కేవలం వాణిజ్య నౌకల రక్షణకు మాత్రమే పరిమితమని, సైనిక దాడుల్లో పాల్గొనదని ఈయూ స్పష్టం చేస్తోంది. మరోవైపు, జర్మనీ చేసిన తీవ్ర ఆరోపణలపై చైనా ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. హూతీల దాడులతో ఇప్పటికే అట్టుడుకుతున్న ఎర్ర సముద్రంలో ఈ తాజా పరిణామం అంతర్జాతీయంగా ఆందోళన కలిగిస్తోంది.

# బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ సురక్షితమైనదే

పౌరవిమానయాన మంత్రిత్వ శాఖకు సమర్పించింది. విమాన డేటా, సిబ్బంది చివరి నిమిషాల్లో తీసుకున్న చర్యలు, వాతావరణ పరిస్థితులు వంటి కీలక అంశాలను ఈ నివేదికలో విశ్లేషించింది. ప్రస్తుతం ఈ నివేదికను అధికారులు బహిర్గతం చేయనప్పటికీ, ఈ వారాంతంలోగా దీనిని విడుదల చేసే అవకాశం ఉందని ఉన్నతస్థాయి వర్గాలు వెల్లడించాయి. ఈ పరిణామాల నేపథ్యంలో పార్లమెంటరీ ప్యానెల్ ముందు ఎయిరిండియా సీఈఓ విల్సన్ క్యాంప్‌బెల్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రమాదానికి గురైన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం అత్యంత సురక్షితమైనదని, ఈ మోడల్‌కు చెందిన వెయ్యికి పైగా విమానాలు ప్రపంచవ్యాప్తంగా విజయవంతంగా నడుస్తున్నాయని వారు ప్యానెల్‌కు వివరించారు. ఈ ఘటన తమను తీవ్రంగా కలచివేసిందని, అధికారిక దర్యాప్తు నివేదిక కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు.అయితే, ఈ సమావేశంలో పలువురు ఎంపీలు విమానయాన సంస్థల భద్రతా ప్రమాణాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల వెలుగు చూసిన లోపాలను ప్రస్తావిస్తూ తక్షణమే ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత విమాన ఛార్జీలను అమాంతం పెంచడాన్ని కూడా వారు వ్యవస్థల వైఫల్యంగా పేర్కొన్నారు. జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలిపోయిన విషయం తెలిసిందే. విమానంలోని 242 మందిలో ఒక్కరు మినహా 241 మంది మరణించారు. విమానం సమీపంలోని మెడికల్ కాలేజీ హాస్టల్‌పై పడటంతో, అక్కడివారితో కలిపి మొత్తం మృతుల సంఖ్య 260 దాటినట్లు గుజరాత్ ప్రభుత్వం ప్రకటించింది.

# ట్రంప్ ఎఫెక్ట్.. పెరగనున్న వీసా ఫీజులు

చట్టంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. దీని ప్రకారం, వీసా దరఖాస్తుదారులు ఇకపై అదనంగా 250 డాలర్లు (రూ.21,435) తప్పనిసరిగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ కొత్త నిబంధన ప్రభావం ముఖ్యంగా అంతర్జాతీయ విద్యార్థులు, హెచ్-1బీ వీసాపై వెళ్లే సాంకేతిక నిపుణులు, పర్యాటకులపై పడనుంది. హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం (డీహెచ్ఎస్) ఈ ఫీజును వసూలు చేయనుంది. ఇమిగ్రేషన్ సేవల సంస్థ ఫ్రాగోమెన్ నివేదిక ప్రకారం, ఈ ఫీజును 2026 నుంచి వినియోగదారుల ధరల సూచీ (%జూ×%) ఆధారంగా ఏటా పెంచే అధికారాన్ని కూడా డీహెచ్ఎస్‌కు కల్పించారు.

**- రీఫండ్‌కు కఠిన నిబంధనలు**

అయితే, వీసా నిబంధనలను కచ్చితంగా పాటించిన వారికి ఈ ఫీజును తిరిగి పొందే వెసులుబాటు కల్పించారు. వీసా పొందిన వ్యక్తి తన ఐ-94 గడువు ముగియడానికి కనీసం ఐదు రోజుల ముందు అమెరికాను విడిచి వెళ్లాలి. ఒకవేళ వీసా పొడిగింపు లేదా స్టేటస్ మార్పు కోసం దరఖాస్తు చేసుకోకుండా ఈ నిబంధన పాటించినా, లేదా గడువులోగా చట్టబద్ధంగా శాశ్వత నివాస హోదా పొందినా మాత్రమే ఈ 250 డాలర్ల ఫీజు రీఫండ్ అవుతుంది. ఈ రుసుముతో పాటు భవిష్యత్తులో ఐ-94, ఈఎస్‌టీఏ, ఈవీయూఎస్ వంటి ఇతర ఫీజులు కూడా పెరగనున్నాయని సమాచారం. ఈ మార్పులు శరణార్థుల వీసా దరఖాస్తులపై కూడా ప్రభావం చూపనున్నాయి.

# భారత్ అధ్యక్షతన బ్రిక్స్ కొత్త రూపాన్ని సంతరించుకుంటుంది

ఐక్యరాజ్య సమితి, డబ్ల్యూటీవో లాంటి ప్రపంచ సంస్థలు కాలం చెల్లినవిగా పేర్కొన్న మోదీ.. అవి ఈ శతాబ్దానికి పనికి రావన్నారు.

**- భారతదేశంతో బ్రిక్స్ కు కొత్త గుర్తింపు**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ భారతదేశ అధ్యక్షతన జరిగే బ్రిక్స్ సదస్సుకు ప్రపంచ వ్యాప్తంగా గ్లోబల్ సౌత్ కు ప్రాధాన్యత లభిస్తుంది. ప్రపంచంలో సహకారం, బలం, స్థిరత్వాన్ని ప్రోత్సహించే కొత్త లక్ష్యాన్ని సిద్ధం చేస్తుంది. ఇది కేవలం ఒక వేదిక మాత్రమే కాదు, అభివృద్ధి చెందుతున్న దేశాల ఆకాంక్షలకు కేంద్రం బ్రిక్స్ సదస్సు. కొన్ని దేశాలు వాతావరణ మార్పులను కేవలం గణాంకాల్లో చూస్తున్నాయి. భారతదేశం మాత్రం దానిని తన సంస్కృతిలో భాగం చేసుకుంది. భారతదేశానికి వాతావరణ న్యాయం అనేది ఒక ఎంపిక కాదు, నైతిక బాధ్యత. ఎందుకంటే పర్యావరణం, మానవుల ఆరోగ్యం ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. అభివృద్ధి చెందిన దేశాలలో భవిష్యత్తు గురించి కనిపించే ఆత్మవిశ్వాసం అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనూ ఉండాలి. కోవిడ్19 మహమ్మారిని గుర్తుంచుకోవాలి. ఈ సంక్షోభం, వైరస్ వీసాతో రాదు. పరిష్కారాలు పాస్ పోర్ట్ చూసి ఎన్నుకోబడవని మహమ్మారి మనకు నేర్పించిందని' అన్నారు.

**- చిన్న దేశాల గొంతు బలంగా వినిపిస్తుంది**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంస్థలలో చిన్న, అభివృద్ధి చెందుతున్న దేశాలను గొంతుక వినాల్సిన సమయం ఆసన్నమైందని మోదీ పేర్కొన్నారు. అందరికీ సమాన హక్కులు, భాగస్వామ్యం లభించాలని భారత్ సమర్థిస్తుందని అన్నారు. సమావేశంలో కృత్రిమ మేధస్సు వంటి కొత్త సాంకేతిక పరిజ్ఞానంపై కూడా చర్చించారు. ఈ సాంకేతికత కేవలం ధనిక దేశాలకే పరిమితం కాకుండా అన్ని దేశాలకు అందుబాటులోకి రావాలని మోదీ అన్నారు.

**-ఉగ్రవాదంపై మోదీ సందేశం**

నరేంద్ర మోదీ మాట్లాడుతూ, ఉగ్రవాదం నేడు మొత్తం మానవాళికి అతిపెద్ద ముప్పుగా మారింది. ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాని మోదీ ప్రస్తావించారు. ఇది కేవలం భారతదేశంపై జరిగిన దాడిగా కాకుండా మొత్తం ప్రపంచంపై జరిగిన ఉగ్రదాడి దాడిగా అభివర్ణించారు. ఉగ్రవాదానికి డబ్బు, శిక్షణ లేదా ఆశ్రయం కల్పిస్తున్న దేశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని నొక్కి చెప్పారు. ఈ విషయంలో ఎటువంటి ద్వంద్వ వైఖరి ఉండరాదు. పహల్గామ్ దాడిని తీవ్రంగా ఖండించినందుకు బ్రిక్స్ దేశాలకు ప్రధాని మోదీ, భారత్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

**- ఉగ్రవాదంపై అంతా ఏకం కావాలి**

ఉగ్రవాదంపై ఇంకా సహనం చూపించవద్దని, టెర్రరిజంపై పోరాటం కేవలం భారతదేశానిది మాత్రమే కాదు, ఇది మొత్తం ప్రపంచ దేశాల బాధ్యత అని ప్రధాని మోదీ అన్నారు.

# రైతుల కన్నీరు తుడవండి

టన్నులు మాత్రమే సరఫరా చేశారని సీఎం నడ్డా దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు చేరి, సాగు పనులు జోరుగా సాగుతున్నందున యూరియా సరఫరాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని కోరారు. జులై నెలకు సంబంధించి 63 వేల మెట్రిక్ టన్నుల దేశీయ యూరియా, 97 వేల మెట్రిక్ టన్నుల దిగుమతి చేసుకున్న యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు కేవలం 29 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే అందినట్లు సీఎం వివరించారు. దేశీయంగా ఉత్పత్తి అవుతున్న యూరియా కోటాను తెలంగాణకు పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. యూరియా సరఫరాకు రైల్వే శాఖ తగిన రేక్‌లు కేటాయించడం లేదని, వాటి సంఖ్య పెంచాలని కోరారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. రైతులు యూరియా కొరతతో ఇబ్బంది పడకుండా చూడాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది.

# ఢిల్లీలో పాత వాహనదారులకు ఊరట

అమలును ఈ ఏడాది నవంబర్ 1వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. వాస్తవానికి ఈ నిబంధన జూలై 1 నుంచే అమల్లోకి రావాల్సి ఉంది. గడువు ముగిసిన వాహనాల వల్ల వాయు కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో, 10 ఏళ్లు దాటిన డీజిల్ వాహనాలు, 15 ఏళ్లు దాటిన పెట్రోల్ వాహనాలకు ఇంధనం అమ్మరాదని సీఏక్యూఎం గతంలో ఆదేశాలు జారీ చేసింది. అయితే, ఈ నిర్ణయం తొందరపాటు చర్య అవుతుందని, దీని అమలుకు అవసరమైన కార్యాచరణ, మౌలిక సదుపాయాల పరంగా సవాళ్లు ఉన్నాయని ఢిల్లీ పర్యావరణ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా సీఏక్యూఎంకు లేఖ రాశారు.

ప్రజల నుంచి కూడా వ్యతిరేకత రావడంతో ఈ అంశాన్ని సమీక్షించిన కమిటీ, నిషేధం అమలును వాయిదా వేయాలని నిర్ణయించింది. ఈ కొత్త నిబంధన నవంబర్ 1 నుంచి ఢిల్లీతో పాటు గుర్గావ్, ఫరీదాబాద్, ఘజియాబాద్, గౌతమ్ బుద్ధ నగర్, సోనిపట్ జిల్లాల్లో అమల్లోకి రానుంది. దీనికోసం పెట్రోల్ బంకుల వద్ద ఆటోమేటెడ్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ఏఎన్‌పీఆర్) కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ కెమెరాలు వాహనం నంబర్ ప్లేట్‌ను స్కాన్ చేసి, 'వాహన్' డేటాబేస్ ద్వారా దాని వయసును గుర్తిస్తాయి. వాహనం కాలం చెల్లినదని తేలితే, ఇంధనం నింపవద్దని సిబ్బందిని అప్రమత్తం చేస్తాయి. నిబంధనల ఉల్లంఘనలను నమోదు చేసి, తదుపరి చర్యల కోసం సంబంధిత అధికారులకు పంపిస్తాయి. ఈ ఐదు జిల్లాల్లో అక్టోబర్ 31 నాటికి కెమెరాల ఏర్పాటు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

# సీఎం రాకున్నా పర్లేదు, మంత్రులైనా చర్చకు రావాలి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) 18 నెలలుగా రాష్ట్రంలోని 70 లక్షల రైతులు, కోట్లాది ప్రజలను నోటికొచ్చిన హామీలతో మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మొత్తం 420 హామీలిచ్చి, రచ్చ చేశారు కానీ చర్చకు రమ్మంటే పరార్ అవుతారని సెటైర్లు వేశారు. కేసీఆర్ వస్తారా, కేటీఆర్ వస్తారా అని సీఎం రేవంత్ రెడ్డి ఛాలెంజ్ చేశారు. ఆ సవాల్ స్వీకరించడంతో పాటు సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఉదయం 11 గంటలకు చర్చకు రావాలని సూచించాం.

మాట మీద నిలబడని నేత రేవంత్ రెడ్డి కనుక ప్రెస్ క్లబ్ లో మేం హాల్ బుక్ చేసి చర్చకు రమ్మని పిలిస్తే ఏ నేత కూడా రాలేదన్నారు. ఏ బేసిన్ ఏ నదిలో ఉందో కూడా తెలియని నేత తెలంగాణ ముఖ్యమంత్రా అని జనం నవ్వుకుంటున్నారు. నీళ్లు , నిధులు, నియామకాలు తెలంగాణ నినాదం. వీటిని రేవంత్ రెడ్డి ఎలా ఫాలో అవుతున్నాడంటే ఏపీ సీఎం చంద్రబాబుకు కృష్ణా, గోదావరి నీళ్లు ఇస్తున్నాడు. కోవర్టు పాలన నడుస్తోంది. నీళ్లు ఆంధ్రాకు పోతే, నిధులు ఢిల్లీకి పోతున్నాయి. నియామకాలు ఆయన తొత్తులకు ఇస్తున్నాడు రేవంత్ రెడ్డి. ఆయన ఢిల్లీ పర్యటనపై ఓ కాంగ్రెస్ నేతతో మాట్లాడాను. రేవంత్ ఢిల్లీ ఎందుకు పోయాడని అడిగితే ఎరువుల బస్తాల కోసం ఢిల్లీకి వెళ్లాడని తెలిసింది. దూడకు గడ్డెయ్యాలని వెనుకటికి ఒకడు తాటిచెట్టు ఎక్కాడంట. రేవంత్ ఏ బస్తాలు తీసుకుని ఢిల్లీకి పోతున్నాడు. ఆయన ఓ పేటీఎం. పేమెంట్ కోటాలో సీఎం పదవి తెచ్చుకున్నాడు. రైతులు, మహిళలు, బీసీలు, ఎస్సీ, ఎస్టీలు, యువతపై ప్రేమ లేదు. హామీలు అమలు చేస్తలేదు.

**- కొడంగల్ లో కూడా రైతు భరోసా పడలేదు..**

రైతు బంధు అయిపోయిందన్నారు. రేవంత్ రెడ్డి నియోజకవర్గం కోడంగల్ లో 670 మంది రైతులకు రైతు భరోసా రాని వారి జాబితా ఇదీ. రుణమాఫీ కాలేదని ఆత్మహత్య చేసుకున్న 600 మంది రైతుల వివరాలు మేం వెల్లడిస్తున్నాం. ఎరువుల కొరతతో రైతులు అల్లాడుతున్నారు. ఒక్క ఆధార్ కు ఒక్క బస్తా ఇస్తాడంట. గత రోజులు తెస్తామన్నాడు. నిజంగానే కరెంట్ కోత, ఎరువులు, విత్తనాల కోసం లైన్లలో నిల్చునే రోజులు తెచ్చాడు. ఇందిరమ్మ రాజ్యం అంటే అక్రమ కేసులు, అణచివేతలు, ఎమర్జెన్సీని గుర్తుకుతెచ్చేలా పాలన చేస్తున్నాడు. నల్లబాలు అనే సోషల్ మీడియా వ్యక్తి ప్రశ్నించాడని కేసు పెట్టి అరెస్ట్ చేశారు. కేసీఆర్ హయాంలో రుణమాఫీ జరిగింది. పంట కాలానికి ముందే రైతు బంధు నగదు ఏ ఇబ్బంది లేకుండా వారి ఖాతాల్లో జమచేశాం. ఇప్పుడు మళ్లీ పైరవీల పాలన వచ్చింది. రైతుల ఆత్మహత్యలతో కూడా రేవంత్ రెడ్డి చలించడం లేదు. వర్షాకాలం వచ్చినా పంపు హౌజ్ లు బోర్లు ఆన్ చేసి నీళ్లు వదలడం లేదు. రైతులు కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తూనే ఉంటుంది. ఈరోజు చర్చకు రాకపోయినా ఎప్పుడు చర్చకు వస్తారో డేట్, ప్లేస్ చెప్పాలని ' మరోసారి ఛాలెంజ్ చేశారు కేటీఆర్.

# ప్రశాంతి రెడ్డిపై వైసీపీ నేత వ్యాఖ్యలు అభ్యంతరకరం

తాజాగా మహిళ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఆయన చేసిన వ్యాఖ్యలు నెల్లూరు జిల్లాలో దుమారం రేపుతున్నాయి. ఆమె నుంచి భర్త వేమిరెడ్డి ప్రాణాలకు సైతం ముప్పు ఉందంటూ ప్రసన్నకుమార్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేయడంపై పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ 'మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడం వైసీపీ నేతలకు అలవాటు. మహిళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై కోవూరు మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమైనవి.

మహిళల ఆత్మగౌరవం దెబ్బతీసేలా మాట్లాడితే సహించేది లేదు. మహిళా ఎమ్మెల్యేలనే వైసీపీ నేతలు ఇంతలా టార్గెట్ చేసుకుంటే, సాధారణ మహిళల పరిస్థితి ఇంకెంత దారుణంగా ఉంటుంది. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వ్యక్తిగత జీవితాన్ని లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేయడం సరికాదు. మహిళలపై ఇలాంటి వ్యాఖ్యలను ప్రజాస్వామిక వాదులు, మహిళా వాదులు ఖండించాల్సిన అవసరం ఉంది. మహిళల గౌరవానికి భంగం వాటిల్లేలా మాట్లాడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. గతంలో అసెంబ్లీలో ఇలాంటి తీవ్రమైన వ్యాఖ్యలు చేసిన కారణంగానే వైసీపీకి బుద్ధి చెబుతూ రాష్ట్ర ప్రజలు సరైన తీర్పు ఇచ్చారు. మహిళలను కించ పరిచేలా మాట్లాడటం అలవాటుగా మారిన వైసీపీ నేతలకు మహిళలు, రాష్ట్ర ప్రజలు తగిన రీతిలో బదులిస్తారని' అన్నారు.

# సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తాం

కూడా ఒకటి. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకం ప్రారంభిస్తారని భావించారు. కానీ, దీని సాధ్యాసాధ్యాలు, లోటుపాట్లపై ప్రభుత్వం అధ్యయనం జరిపి పథకాన్ని పక్కగా అమలుచేయడానికి ప్రణాళిక వేసింది. ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణ పథకంపై విదివిధానాలను ప్రభుత్వం ఖరారు చేసింది. తెలంగాణలోనూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలవుతోన్న విషయం తెలిసిందే. అంతకు ముందు శ్రీశైల మల్లన్నకు చంద్రబాబు ప్రత్యేక పూజలు చేశారు. రాయలసీమ సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.

మల్లన్న ఆశీస్సులతో రాయలసీమ బాగుంటుందని ఆయన అన్నారు. నీళ్లే మనకు ముఖ్యమైన సంపద అని, వాటితోనే రైతుల కష్టాలు తీరుతాయని చెప్పారు. సాగునీటి ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాల లాంటివని ఆయన అభివర్ణించారు. గతంలో రాయలసీమను ఎవరూ కాపాడలేరని చాలామంది అన్నారని, కానీ ఎన్టీఆర్ సీమ స్థితిగతులు మార్చేందుకు ప్రయత్నించారని గుర్తు చేశారు. రాయలసీమ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తున్నానని, సాగునీటి ప్రాజెక్టులకు రూ.68వేల కోట్లు ఖర్చు చేశామని చంద్రబాబు చెప్పారు.

గత ప్రభుత్వం రాయలసీమ ప్రాంతాన్ని పట్టించుకోలేదని చంద్రబాబు విమర్శించారు. జీడిపల్లికి నీరు తీసుకెళ్లే బాధ్యత తమ ప్రభుత్వానిదే అని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 15 నాటికి ఆ ప్రాంతానికి నీరు రావాలని అధికారులకు టార్గెట్ పెట్టారు. ఈ నెల 30 కల్లా కుప్పం, మదనపల్లెకు నీళ్లు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. "పోతిరెడ్డిపాడు, గాలేరు-నగరి, గండికోట అన్నీ మేమే తెచ్చాం" అని చంద్రబాబు అన్నారు. తెలుగు జాతి ప్రపంచంలోనే నంబర్ వన్‌గా ఉండాలనేది తన కోరిక అని చంద్రబాబు అన్నారు. తాము చేసిన అభివృద్ధిని హైదరాబాద్‌లో కొనసాగిస్తున్నారని చెప్పారు. సముద్రంలో కలిసే నీటిని రెండు తెలుగు రాష్ట్రాలు వాడుకుంటే మంచిదని, దీనివల్ల రెండు రాష్ట్రాల రైతాంగానికి మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

రాయలసీమకు నీళ్లు వస్తున్నాయంటే అది పోలవరం వల్లే సాధ్యమైందని ఆయన అన్నారు. సీమకు ఏమి చేయాలో తన దగ్గర ఒక ప్రణాళిక ఉందని ఆయన చెప్పారు. దేశంలో ఎక్కడా లేని రోడ్ల వ్యవస్థ ఈ ప్రాంతంలో ఉందని ఆయన అన్నారు. గతంలో రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలు తినేవాళ్ళమని, ఇప్పుడు పాలిష్డ్ రైస్ తిని చాలామంది షుగర్ వ్యాధి తెచ్చుకుంటున్నారని చంద్రబాబు అన్నారు. ఇప్పుడు అందరూ ఆరోగ్యంపై దృష్టి పెడుతున్నారని, చిరుధాన్యాలు తింటున్నారని చెప్పారు. కూరగాయలు, పండ్ల వినియోగం పెరుగుతోందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. రాయలసీమ అన్ని రకాల పండ్లు పండే ప్రాంతమని ఆయన అన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక ప్రాంతాలుగా మారుతున్నాయని చంద్రబాబు తెలిపారు.

# విశాఖను జీసీసీ రాజధానిగా మారుస్తాం

రాష్ట్ర ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా రానున్న ఐదేళ్లలో 10,000 మందికి పైగా నాణ్యమైన ఉద్యోగాలు లభించనున్నాయి. మంగళవారం రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు జరిగాయి. ఈ సందర్భంగా ఏఎన్ఎస్ఆర్ సంస్థ సీఈఓ లలిత్ అహూజా మాట్లాడుతూ, "ప్రపంచ స్థాయి ప్రతిభ, బలమైన మౌలిక సదుపాయాలు, దార్శనిక నాయకత్వం వంటివి విశాఖలో మేళవించి ఉన్నాయి. ఇవి అద్భుతాలు సృష్టించేందుకు దోహదపడతాయి. మా ఇన్నోవేషన్ క్యాంపస్ ప్రపంచంలోని ప్రతిష్ఠాత్మక సంస్థలకు విశాఖను ఒక ప్రధాన గమ్యస్థానంగా మారుస్తుంది" అని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతిభావంతులను ప్రపంచ స్థాయి కంపెనీలతో అనుసంధానించడంలో తమ సంస్థ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు.

**- విశాఖను జీసీసీ రాజధానిగా మారుస్తాం: మంత్రి లోకేశ్** ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, రాష్ట్ర యువతకు ఉపాధి కల్పనే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. "రాబోయే నాలుగేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఉద్యోగాలు సృష్టించాలన్నది మా లక్ష్యం. ఇందులో కేవలం ఐటీ, జీసీసీ రంగాల్లోనే 5 లక్షల ఉద్యోగాలు కల్పించబోతున్నాం. ఈ ఉద్యమాన్ని విశాఖ నుంచే ప్రారంభించాం" అని అన్నారు. వ్యాపారానికి అనుకూలమైన బెంగళూరు, ఆహ్లాదకరమైన జీవనశైలికి ప్రసిద్ధి చెందిన గోవా నగరాల మేలు కలయికగా విశాఖను తీర్చిదిద్దాలన్నది తమ విధానమని లోకేశ్ వివరించారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధి వ్యూహంలో జీసీసీల పాత్ర అత్యంత కీలకమని, అందుకే వాటిని వ్యూహాత్మక హబ్‌లుగా మార్చేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. "ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలకు ఎకరా 99 పైసలకే భూములు కేటాయించాం. దీని ద్వారా మా 5 లక్షల ఉద్యోగాల లక్ష్యంలో ఇప్పటికే 12 శాతం నెరవేరింది. త్వరలోనే దేశంలోని టాప్-100 ఐటీ కంపెనీలను ఏపీకి రప్పించాలన్నదే మా సంకల్పం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అమెరికా వెలుపల గూగుల్ సంస్థ తన అతిపెద్ద డేటా సెంటర్‌ను విశాఖలో నిర్మిస్తోందని, దేశంలోనే అతిపెద్ద డేటా సిటీని కూడా ఇక్కడ అభివృద్ధి చేస్తున్నామని గుర్తుచేశారు. కేవలం ప్రోత్సాహకాలే కాకుండా, జీసీసీల అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను మార్చి, క్లౌడ్, ఏఐ, సైబర్ సెక్యూరిటీ వంటి కోర్సుల్లో నైపుణ్యాలను పెంచేందుకు పలు కంపెనీలతో కలిసి పనిచేస్తున్నామని లోకేశ్ వెల్లడించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంతో విశాఖకు ప్రపంచ స్థాయి కనెక్టివిటీ పెరుగుతుందని, ఈ నగరాన్ని ప్రపంచ జీసీసీ నూతన రాజధానిగా మార్చేందుకు చేస్తున్న తమ కృషిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోఏపీఐటీశాఖకార్యదర్శికాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేతలు అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రజా సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీకి రావాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరితే, బీఆర్ఎస్ నేతలు మాత్రం ప్రెస్ క్లబ్‌లకు వెళ్లి అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్ నేతల అహంకారపూరిత వైఖరి వల్లే ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా దక్కలేదని, ఇదే తీరు కొనసాగితే భవిష్యత్తులోనూ అదే ఫలితం పునరావృతం కావడం ఖాయమని ఆయన హెచ్చరించారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంతో పాటు కేసముద్రంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ, సీతక్క తదితరులతో కలిసి భట్టి విక్రమార్క రూ.294.78 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో ఆయన మాట్లాడారు. తమ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, కేవలం 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామని, మూడు నెలల్లో రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని గుర్తుచేశారు. పంటకు రూ.500 బోనస్ ఇవ్వడం అన్యాయం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై భట్టి విమర్శలు గుప్పించారు. "రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి కనీసం పది వేల ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేని వారు మాపై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉంది" అని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా రాజీపడదని, నీటి వాటాలపై ఎప్పుడైనా చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. ఇదే సభల్లో మాట్లాడిన ఇతర మంత్రులు, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే బీఆర్ఎస్ నేతలు ప్రజలపై ప్రేమ ఉన్నట్లు నటిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# బతుకమ్మ కుంట చెరువు సుందరీకరణ పనులు

**- కబ్జాల చెరలో కుంట**

1962-63 నాటి రెవెన్యూ రికార్డుల ప్రకారం అంబర్‌పేట్ మండలం బాగ్ అంబర్‌పేట్‌లోని సర్వే నంబర్ 563లో 14.06 ఎకరాల విస్తీర్ణంలో బతుకమ్మ కుంట ఉండేది. బఫర్ జోన్‌తో కలిపి మొత్తం 16.13 ఎకరాల విస్తీర్ణం ఉండేదని సర్వే అధికారులు తెలిపారు. అయితే కాలక్రమేణా కబ్జాల కారణంగా చెరువు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయింది. నిర్మాణ వ్యర్థాలు, చెత్తతో నిండిపోయి చెరువు తన ఆనవాళ్లను కోల్పోయింది. తాజా సర్వే ప్రకారం.. ప్రస్తుతం కేవలం 5.15 ఎకరాల విస్తీర్ణంలో మాత్రమే కుంట మిగిలి ఉంది. ఈ ఆక్రమణల వల్ల చెరువు ఉనికి ప్రశ్నార్థకం కావడంతో పాటు, పరిసర ప్రాంతాలకు వరద ముప్పు, పర్యావరణ సమస్యలు తలెత్తాయి.

**- రంగంలోకి హైడ్రా:** బతుకమ్మ కుంటను పునరుద్ధరించాలని స్థానికులు, ముఖ్యంగా మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు వంటివారు హైడ్రాను సంప్రదించారు. ఈ క్రమంలో గతేడాది నవంబర్ 13న హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ బతుకమ్మ కుంటను సందర్శించి, దానిని సుందరీకరించాలని నిర్ణయించారు. అయితే, ఈ స్థలం తనదేనంటూ ఓ వ్యక్తి హైకోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్ పొందారు. దీంతో హైడ్రా, రెవెన్యూ, ఇరిగేషన్, సంబంధిత శాఖల అధికారులు సర్వే నంబర్ 563లోని భూ రికార్డులను పరిశీలించి కోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. దాదాపు నెల రోజుల పాటు వాదోపవాదాల అనంతరం భూమిపై సదరు వ్యక్తికి ఎలాంటి హక్కు లేదని హైకోర్టు స్పష్టం చేసింది. బతుకమ్మ కుంటను చెరువుగానే గుర్తించాలని తుది తీర్పునిచ్చారు. ఈ తీర్పుతో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి.

**- హైకోర్టు తీర్పుతో అభివృద్ధి పనులు** హైకోర్టు తీర్పుతో హైడ్రా వెంటనే బతుకమ్మ కుంట పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించింది. ఈ ఏడాది ఏప్రిల్ 23న హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్థానికుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే బతుకమ్మ ఉత్సవాల నాటికి కుంటను అన్ని విధాలుగా సిద్ధం చేస్తామని ఈసారి బతుకమ్మ ఉత్సవాలు ఇక్కడే జరుగుతాయని స్పష్టం చేశారు.పునరుద్ధరణ పనుల్లో భాగంగా ఎన్నో ఏళ్లుగా నిర్మాణ వ్యర్థాలు, చెత్తతో నిండిపోయిన కుంటలో తవ్వకాలు చేపట్టారు. మోకాలి లోతులో మట్టి తవ్వగానే స్వచ్ఛమైన భూగర్భ జలం ఉబికి రావడంతో అధికారులు, స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఇది డ్రైనేజీ నీరు కాదని, భూగర్భ జలమేనని జలమండలి అధికారులు కూడా నిర్ధారించారు. ప్రస్తుతం మిగిలి ఉన్న 5.15 ఎకరాల విస్తీర్ణంలోనే బతుకమ్మ కుంటను పునరుద్ధరించి సుందరీకరించే పనులు జరుగుతున్నాయి. చెరువు చుట్టూ ఉన్న వీకర్ సెక్షన్ కాలనీ వాసుల ఇళ్లను కూల్చబోమని, వారికి ఎలాంటి ముప్పు లేకుండానే పనులు చేస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ చెరువు పునరుద్ధరణ ద్వారా పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరగడం, వరద ముప్పు తప్పడం, ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడటం వంటి ప్రయోజనాలను అధికారులు ఆశిస్తున్నారు. దశాబ్దాల న్యాయపోరాటం, కబ్జాల చెర నుంచి విముక్తి పొందిన బతుకమ్మ కుంట చెరువు త్వరలోనే తన పూర్వ వైభవాన్ని సంతరించుకుని ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించనుంది.

## బాహుబలి బలంతో కాంగ్రెస్ క్యాడర్

ఇక ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ఇటీవల హైదరాబాద్ పర్యటన సందర్భంగా పీఏసీ, టీపీసీసీ విస్తృత కార్యవర్గ సమావేశాల్లో పాల్గొని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి, పదవుల భర్తీపై కీలక ఆదేశాలు ఇచ్చారు. అందులో భాగంగానే ఉమ్మడి జిల్లాలకు ఇంచార్జ్‌ల నియామకం జరిగినట్టు తెలుస్తోంది. ఇక గ్రామ స్థాయి అధ్యక్షులతో జరిగిన సామాజిక న్యాయ సమరభేరి కాంగ్రెస్‌లో కొత్త జోష్ నింపినట్టు తెలుస్తోంది.

గతంలో ఎన్నడ లేని విధంగా గ్రామ స్థాయి అధ్యక్షులతో ఏఐసీసీ అధ్యక్షుడు సమావేశం నిర్వహించడం ఇదే తొలిసారి అని, పార్టీ క్షేత్ర స్థాయి నాయకత్వానికి అధినాయకత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ఇదే నిదర్శనమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాబోయే రోజుల్లో కష్టపడి పనిచేసిన వారిని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించే బాధ్యత తనదే అని ముఖ్యమంత్రి రేవంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన క్యాడర్‌లో ఫుల్ జోష్ నింపింది. జూలై 4న జరిగిన సామాజిక న్యాయ సమరభేరి తెలంగాణ కాంగ్రెస్‌లో సంస్థాగత మార్పులకు కీలక పరిణామంగా నేతలు అభివర్ణిస్తున్నారు.

**పాజిటివ్ మూడ్ లో కాంగ్రెస్ క్యాడర్** ఇప్పటికే కులగణన, ఎస్సీ వర్గీకరణ వంటి అంశాలతో దేశవ్యాప్త చర్చను లేవనెత్తడం ద్వారా కాంగ్రెస్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ అంశాలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు అనుకూలంగా పనిచేస్తాయని ఆశాభావంగా ఉంది. బీసీలకు ఇచ్చిన హామీ మేరకు పెంచిన రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలనే కృతనిశ్చయం కాంగ్రెస్ ఉన్నట్టు తెలుస్తోంది. దీనికి తోడుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పార్టీని ప్రజలకు మరింత చేరువ చేస్తాయని కాంగ్రెస్ నేతలు అంటున్నారు.ముఖ్యంగా సన్నబియ్యం పథకం గేమ్ ఛేంజర్‌గా ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. ఖర్గే కూడా ఇదే అంశాన్ని లేవనెత్తాని గుర్తు చేస్తున్నారు. ఇక ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు, సన్నబియ్యం, రూ.500కే గ్యాస్ వంటి హామీలకు గ్రామీణా ప్రాంతాల్లో ప్రజల ఆమోదం ఉండడం తమకు అనుకూలాంశం అని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఇక జూలై 14న 2.89 లక్షల మందికి కొత్త రేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. ఈ పరిణామాల నేపథ్యంలో సంస్థాగతంగా పార్టీ బలోపేతం, సంక్షేమ పథకాల అమలు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు తిరుగులేని విజయాన్ని అందిస్తాయని కాంగ్రెస్ నేతలు ఆశాభావంగా ఉన్నట్టు కనిపిస్తోంది.

# 10 నిమిషాల పరుగు చాలు

## - ఆ ముప్పు 45 శాతం తగ్గుతుందట

మనందరికీ అందుబాటులో ఉండే అత్యంత సులభమైన వ్యాయామం పరుగు. దీనికి ఖరీదైన పరికరాలు అవసరం లేదు, ప్రత్యేక శిక్షణ అంతకన్నా అక్కర్లేదు. కానీ, ఇది మన శారీరక, మానసిక ఆరోగ్యంపై చూపే ప్రభావం మాత్రం అపారం. రోజూ కేవలం 5 నుంచి 10 నిమిషాలు పరిగెత్తినా చాలు, గుండె జబ్బులతో మరణించే ప్రమాదం ఏకంగా 45 శాతం వరకు తగ్గుతుందని తాజా అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. వ్యాయామం కోసం సిఫార్సు చేసిన సమయం కంటే తక్కువ సేపు పరిగెత్తినా కూడా గణనీయమైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. పరుగు అనేది కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదు, అది మన ఆయుష్షను పెంచే ఒక అద్భుత సాధనం. క్రమం తప్పకుండా పరిగెత్తే వారు, పరిగెత్తని వారితో పోలిస్తే సగటున మూడు సంవత్సరాలు ఎక్కువ కాలం జీవిస్తున్నారని 'ప్రోగ్రెస్ ఇన్ కార్డియోవాస్కులర్ డిసీజెస్' పత్రికలో ప్రచురితమైన ఒక అధ్యయనం తేల్చింది. అయితే, ఎక్కువ దూరం పరిగెడితే ఎక్కువ ప్రయోజనం ఉంటుందనుకుంటే పొరపాటేనని, పరిమితికి మించి శరీరాన్ని శ్రమకు గురిచేస్తే ప్రయోజనాలకు బదులు అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### - మెదడుకు మేతలాంటి పరుగు

పరుగు మన మెదడుపై చూపే ప్రభావం అసాధారణమైనది. ఇది మెదడులో జ్ఞాపకశక్తి, అభ్యాసనలకు కేంద్రమైన హిప్పోక్యాంపస్ పరిమాణాన్ని పెంచుతుంది. తద్వారా జ్ఞాపకశక్తి పదునెక్కుతుంది. అంతేకాదు, ఇది మెదడులో కొత్త న్యూరాన్ల వృద్ధికి (న్యూరోజెనిసిస్) దోహదపడుతుంది. క్రమం తప్పకుండా పరిగెత్తడం వల్ల అల్జీమర్స్, ఇతర రకాల డిమెన్షియా వంటి వయసు సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించవచ్చని డాక్టర్ సూర్యనారాయణ శర్మ వివరించారు. పరిగెత్తే సమయంలో మెదడులో విడుదలయ్యే ఎండార్ఫిన్లు (ఫీల్-గుడ్ హార్మోన్లు) ఒత్తిడిని తగ్గించి, మానసిక ప్రశాంతతను అందిస్తాయి. ఇది సహజ యాంటీడిప్రెస్సంట్‌గా పనిచేసి, ఆందోళన, కుంగుబాటు లక్షణాల నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

### - శారీరక ఆరోగ్యానికి భరోసా

పరుగు గుండె పనితీరును మెరుగుపరిచి, రక్తపోటును నియంత్రణలో ఉంచుతుంది. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి, నియంత్రణలో ఉంచుకోవాలనుకునే వారికి పరుగు ఒక గొప్ప మార్గం. ఇది అధిక కేలరీలను వేగంగా ఖర్చు చేయడమే కాకుండా, వ్యాయామం ముగిసిన తర్వాత కూడా జీవక్రియ రేటును పెంచుతుంది. తద్వారా శరీరంలోని కొవ్వు కరుగుతుంది. ఎముకల సాంద్రతను పెంచి, ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యల నుంచి కాపాడుతుంది.

### - పరిగెత్తేటప్పుడు ఈ జాగ్రత్తలు తప్పనిసరి

- పరుగు వల్ల కలిగే ప్రయోజనాలను పూర్తిగా పొందాలంటే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి అని నిపుణులు సూచిస్తున్నారు.
- పరుగుకు ముందు వార్మప్, తర్వాత కూల్-డౌన్ తప్పనిసరిగా చేయాలి. ఇది కండరాల నొప్పులు, గాయాల నుంచి కాపాడుతుంది.
- సరైన రన్నింగ్ షూస్ ధరించాలి. లేదంటే కీళ్లపై ఒత్తిడి పడుతుంది.
- ప్రారంభంలో నెమ్మదిగా మొదలుపెట్టి, క్రమంగా వేగాన్ని, దూరాన్ని పెంచుకోవాలి. ఇతరులతో పోటీ పడి అతిగా శ్రమించవద్దు.
- శరీరం చెప్పే మాట వినాలి. నొప్పిగాని, అసౌకర్యంగాని అనిపిస్తే వెంటనే విశ్రాంతి తీసుకోవాలి.
- 40 ఏళ్లు పైబడిన వారు పరుగు ప్రారంభించే ముందు వైద్య పరీక్షలు చేయించుకోవడం ఉత్తమం.



మొత్తం మీద, పరుగు అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదు, మనసును, మెదడును ఉత్తేజపరిచే ఒక సంపూర్ణ ఆరోగ్య సాధనం. రోజూ కొద్ది సమయం కేటాయించడం ద్వారా దీర్ఘకాలిక ప్రయోజనాలను సొంతం చేసుకోవచ్చు.

(NOTE: ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు ప్రజాప్రశ్న పత్రిక బాధ్యత వహించదు)

# వంటల్లో పింక్ సాల్ట్ వాడుతున్నారా.?

## - అయితే ఇది మీకోసమే

ఆరోగ్యంపై పెరిగిన శ్రద్ధ, సోషల్ మీడియాలో ప్రచారంతో అనేకమంది తమ వంటగదిలోని పదార్థాలను మారుస్తున్నారు. ఈ క్రమంలో సాధారణ టేబుల్ సాల్ట్‌కు బదులుగా హిమాలయన్ పింక్ సాల్ట్, సీ సాల్ట్ వాడకం ఇటీవల ఒక ఫ్యాషన్‌గా మారింది. అయితే, ఆరోగ్యకరమైనదనే అపోహతో వాడుతున్న ఈ ఉప్పు.. తీవ్రమైన ఆరోగ్య ముప్పుకు దారితీస్తోందని దేశవ్యాప్తంగా వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. దశాబ్దాల క్రితం మన దేశం విజయవంతంగా ఎదుర్కొన్న అయోడిన్ లోపం సమస్య, మళ్లీ ఇప్పుడు తిరగబెట్టడానికి ఈ పింక్ సాల్ట్ వాడకమే ఒక ప్రధాన కారణంగా వారు అభిప్రాయపడుతున్నారు.

### - ఎందుకీ ముప్పు?

శరీరంలో థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తికి అయోడిన్ అత్యంత కీలకం. ఈ హార్మోన్లు జీవక్రియను నియంత్రించడంలో, శారీరక ఎదుగుదలలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా గర్భిణులకు, కడుపులో పెరుగుతున్న శిశువు మెదడు అభివృద్ధికి అయోడిన్ చాలా అవసరం. సాధారణ టేబుల్ సాల్ట్‌లో ప్రభుత్వం నిర్దేశించిన మోతాదులో అయోడిన్‌ను ప్రత్యేకంగా కలుపుతారు. కానీ, సహజసిద్ధంగా లభించే పింక్ సాల్ట్, సీ సాల్ట్‌లలో ఈ పోషకం నామమాత్రంగానే ఉంటుంది. ఇది శరీర రోజువారీ అవసరాలకు ఏమాత్రం సరిపోదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

### - తిరగబడుతున్న పాత సమస్య

భారత ప్రభుత్వం 1960ల నుంచి 'జాతీయ గాయిటర్ నియంత్రణ కార్యక్రమం' కింద ఉప్పును అయోడైజ్ చేయడాన్ని ప్రోత్సహిస్తోంది. ఈ కార్యక్రమం వల్ల కొన్ని దశాబ్దాలుగా గాయిటర్ (థైరాయిడ్ గ్రంథి వాపు), బుద్ధిమాంద్యం వంటి అయోడిన్ లోప సంబంధిత వ్యాధులు గణనీయంగా తగ్గాయి. కానీ, ఇటీవల ఆరోగ్య స్పృహ పేరుతో చాలామంది అయోడైజ్డ్ ఉప్పును పక్కనపెట్టి పింక్ సాల్ట్‌కు మారుతుండటంతో ఈ సమస్య మళ్లీ మొదటికొస్తోందని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### - నిపుణుల సూచన ఇదే!

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) సైతం అయోడిన్ ప్రాముఖ్యతను పదేపదే నొక్కి చెబుతోంది. కేవలం ఫ్యాషన్‌ను, అశాస్త్రీయ ప్రచారాలను నమ్మి పింక్ సాల్ట్‌ను వాడటం ఆరోగ్యానికి హానికరమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అయోడైజ్డ్ ఉప్పునే తమ వంటల్లో



వినియోగించాలని గట్టిగా సూచిస్తున్నారు.

అయోడిన్ లోపాన్ని నిర్లక్ష్యం చేస్తే దీర్ఘకాలంలో థైరాయిడ్ సమస్యలు, ఊబకాయం, పిల్లల్లో మానసిక ఎదుగుదల లోపించడం వంటి తీవ్ర పరిణామాలకు దారితీయవచ్చని హెచ్చరిస్తున్నారు.

(NOTE: ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు ప్రజాప్రశ్న పత్రిక బాధ్యత వహించదు)

# చిరునవ్వుల స్వప్నమా



వికసించే పుష్పమా
ప్రవహించే ప్రవాహమా
ఉదయించే కిరణమా
అలిసిపోయిన నేస్తమా
నీ హృదయం మాటున దాగిన
గాయలెన్నో
నీ కన్నీటి మాటున దాగిన బాధలేన్నో
నీ పెదవుల మాటున దాగిన కష్టాలెన్నో
కుటుంబ బాధ్యతలను మోసేటి నేస్తమా
అహర్నిశలు శ్రమించేటి నేస్తమా
అణువణువు నువ్వంటావు
అణువంతే నేనంటావు
నాకెవరూ సాటియంటావు
నాకెవరూ పోటంటావు
బస్సులో నేనంటావు
ప్రయాణమే నాదంటావు
అందరిని పలకరిస్తావు
అనుక్షణం గమనిస్తావు
కన్నీటిని దాచేస్తావు
కష్టాలను భరిస్తావు
తగులుతుంటే బాధపడుతావు
కోపాన్ని దిగమింగుతావు
సోదర భావంతో అడుగేస్తావు
ఆకాశమే హద్దంటావు
సైకోలకు సై అంటావు
రౌడీలకు రైట్ అంటావు
స్నేహానికి ముందుంటావు
వెన్నెల స్వప్నం నేనంటావు
ధనలక్ష్మి నేనంటావు
మహాలక్ష్మిని నేనంటావు
ధైర్యలక్ష్మిని నేనంటావు
విజయ లక్ష్మిని నేనంటావు
నాకెవరు ఎదురంటావు
చిరునవ్వుతో పలకరిస్తావు
లేడీ కండక్టర్ ని నేనంటావు
శివంగిలా పోరాడుతావు
సంస్థ అభివృద్ధికి కృషీ చేస్తావు
అభిమానం నాదంటావు
ఆర్టీసీ ఉద్యోగి నేనంటావు
వేల,వేల వందనాలు వనితా
ఆర్టీసీ వనితా నీకు వందనాలు

కవయిత్రి
చెరుకు గౌతమి

# వై.యస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు..

**వై.యస్. రాజశేఖర్ రెడ్డి మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ..**

**వైయస్ హయాంలోనే శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు..**

**మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు..**



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వోడ్నాల శ్రీనివాస్, ఎరుకల ప్రవీణ్, మంథని సత్యం, అజీమ్ ఖాన్, అయిలి ప్రసాద్ మాట్లాడుతూ మంథనిలో డాక్టర్ యాడుగురు సందింటి రాజశేఖర్ రెడ్డి ఉన్నత విద్యను అభ్యసించి ఐదు రూపాయలకే వైద్యాన్ని అందించి వారు ప్రజాసేవను ప్రారంభించడం జరిగింది 1983లో మొదటిసారిగా శాసనసభకు ఎన్నికై మంత్రిగా బాధ్యతలు చేపట్టడం జరిగింది. వారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రదేష్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా ప్రతిపక్ష నాయకునిగా పార్టీకి ప్రజలకు ఎన్నో సేవలు అందించడం జరిగింది. 2003లో పాదయాత్ర ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొత్తం పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకొని తన పాదయాత్ర ద్వారా అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావడానికి వారు ఎంతో కృషి చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం రోజు మొదటి సంతకం రైతులకు ఉచిత కరెంటు ఫైల్ మీద సంతకం చేయడం జరిగింది. సంక్షేమం అభివృద్ధి అంటే రాజశేఖర్ రెడ్డి అనే విధంగా వారు రైతులకు రుణమాఫీ, జలయజ్ఞం అనే పేరుతో ప్రాజెక్టులు రూపకల్పన చేసి సాగునీరు తాగునీరు అందించడం జరిగింది. మీఇల్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లులు, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా అనేక మందికి ఉచిత వైద్యాన్ని అందించడం జరిగింది. పేదింటి బిడ్డల ఉన్నత విద్య కోసం ఫీజు రియంబర్స్మెంట్, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి 108 సదుపాయం, మహిళలకు పావుల వడ్డీకి రుణాలు, అభయహస్తం పేరుతో వృద్ధులకు పింఛన్లు అనేక పరిశ్రమలు విశ్వవిద్యాలయాలు, %×××%లు నెలకొల్పడం జరిగింది.వై.యస్. రాజశేఖర్ రెడ్డి సహాయ సహకారంతోటి శ్రీధర్ బాబు శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును పూర్తి చేయడం జరిగింది అలాగే మంథని ప్రాంతంలో అనేక విద్యాసంస్థలు గాని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.

ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు గర్దాసు ప్రసాద్ కుటుంబానికి అండగా ఉంటా

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్**

**- ప్రభుత్వ తరపున రూ.50 వేలు, స్వయంగా రూ.20 వేలు ఆర్థిక సహాయం**

**- పిల్లల విద్య,తల్లిదండ్రుల వైద్యం బాధ్యతగా తీసుకుంటానని ఆది హామీ**



వేములవాడ/సిరిసిల్ల,(ప్రశ్న న్యూస్) సిరిసిల్ల నియోజకవర్గానికి చెందిన టీవీ 9 రిపోర్టర్ గర్దాసు ప్రసాద్ ఆకస్మిక మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, బాధిత కుటుంబానికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.మంగళవారం ప్రసాద్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన,రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.50 వేలు, తన స్వంత నిధుల నుంచి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రసాద్ కుటుంబాన్ని భవిష్యత్తులో అన్ని విధాలా ఆదుకుంటాను. పిల్లల విద్యాభ్యాసానికి కావలసిన సాయాన్ని అందిస్తా.ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తా. ప్రసాద్ తల్లిదండ్రుల వైద్యానికి ప్రభుత్వ సహాయం అందేలా చూస్తా," అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ స్వరూప రెడ్డి, డిపీఆర్ఓ వి.శ్రీధర్, పలువురు ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ విన్ ప్రాజెక్ట్‌పై నర్సింగ్ నియామకాల కోసం..

**కార్మిక శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామిని కలిసిన జర్మన్ డెలిగెట్స్.**

**మంత్రి డా" వివేకును కలిసిన విదేశీ బృందం..**



మంథని ( ప్రశ్న న్యూస్)జర్మనీ ప్రభుత్వ ప్రతినిధుల బృందం తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ ఫ్యాక్టరీల శాఖ మంత్రి. డా. వివేక్ వెంకటస్వామిని రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలసింది. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి టామ్‌కామ్ వైస్ చైర్మన్ ఎం. దాన కిషోర్ఐ .ఏ.ఎస్. పాల్గొన్నారు.బృందంలో మిసెస్ బియాంకా మారియా కుంజ్, మిసెస్ డెజెనా హర్టిక్, అబ్దుల్ రెహమాన్ అల్తాహ్లెహ్, జి ఐ జెడ్. ఇండియా ప్రతినిధులు ఉన్నారు. ట్రిపుల్ విన్ ప్రాజెక్ట్ టి డబ్ల్యూ పి. కింద తెలంగాణ నర్సులకు జర్మనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఉద్దేశించిన ఈ కార్యక్రమంలో ఉచిత జర్మన్ భాషా శిక్షణతోపాటు, ఆ ఆఫ్టర్ వార్డ్స్ వారు జర్మనీలోని ప్రఖ్యాత ఆరోగ్య సంస్థల్లో నియమితులవుతారు.ఈ సందర్భంగా మంత్రి, నర్సింగ్ రంగానికి పటిష్టంగా తోడ్పాటు ఇవ్వడంతోపాటు, ఇతర రంగాల్లోనూ ౹ ముఖ్యంగా ఐటిఐ విద్యా ర్థులకు ౹ అబ్సల్యూడింగ్. ప్రోగ్రాం ద్వారా అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అంతర్జాతీయ సహకారాలతో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు.ఈ నెల 9వ తేదీ నుండి 17వ తేదీ వరకు బేగంపేట పర్యాటక భవన్‌లో తెలంగాణ నర్సులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. గత ఏడాది ఎంపికైన టి డబ్ల్యూ పి. బ్యాచ్ నర్సులు ఇప్పటికే బి వన్ స్థాయి జర్మన్ భాష శిక్షణ పూర్తి చేసి అక్టోబర్%-%నవంబర్ 2025లో జర్మనీలో చేరనున్నారు.టామ్‌కామ్ సంస్థ ద్వారా తెలంగాణ రాష్ట్ర యువతకు విదేశీ ఉద్యోగ అవకాశాలను సమకూర్చడంలో ప్రభుత్వం పటిష్టంగా ముందడుగు వేస్తుందని మంత్రి స్పష్టం చేశారు.

## ఆర్టీఐ యాక్ట్ పై ప్రజలకు అవగాహన కల్పించండి: సమాచార కమిషనర్ వైష్ణవి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ఆర్టిఐ రక్షక్ హ్యూమన్ రైట్స్ సొసైటీ ఆధ్వర్యంలో సమాచార కమిషనర్ వైష్ణవి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సమాచార కమిషనర్ వైష్ణవి సొసైటీ చేస్తున్న కార్యక్రమాలు వివరాలను తెలుసుకున్నారు.సొసైటీ నుంచి ఎలాంటి కార్యక్రమాలు చేస్తున్నారు. ప్రజలకు ఆర్టిఐ ఇన్ఫర్మేషన్ గురించి తెలియ చేస్తున్నామని ప్రతి ఒక్కరికి ఆర్టిఐ పై అవగాహన ఉండాలని ఈ సందర్భంగా ఆర్టిఐ రక్ష ఉమెన్ రైట్స్ సొసైటీ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ గౌడ్ మాట్లాడుతూ డ్రగ్స్ పైన కాలేజ్ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు ప్రజలలో ప్లాస్టిక్ పైన మరియు పర్యావరణ పైన అవగాహన కల్పించాలని కొన్ని సూచనలు సలహాలు సమాచార కమిషనర్ వైష్ణవి తెలియజేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అనిల్ సూర్యవంశం,హరి ఓం గౌడ్, అనిల్ కుమార్, హేమంత్ కుమార్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎన్నికలు పెట్టండి,ఎన్డీఏకు అల్టిమేట్ వార్నింగ్:సదా కేశవ్



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు నిర్వహించకపోతే బోర్డు కార్యాలయంతో పాటు స్థానిక ఎమ్మెల్యే,ఎంపీ ఇండ్లను ముట్టడిస్తామని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు సదా కేశవరెడ్డి హెచ్చరించారు. కంటోన్మెంట్ ఆరో వార్డులోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.గత ఐదు సంవత్సరాల నుంచి కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు నిర్వహించకపోవడంతో స్థానికంగా నెలకొన్న సమస్యలు ఎక్కడికక్కడే తిష్ట వేస్తున్నాయని తెలిపారు. 2022 ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదల చేసినట్టే చేసి విత్ డ్రా గడువు ఇచ్చిన తరువాత కూడా ఎందుకు ఎలక్షన్ రద్దు చేశారనీ ప్రశ్నించారు.భారత దేశంలోనీ 62 కంటోన్మెంట్ లలో బోర్డు నామినేటెడ్ సభ్యులతో పాలన చేయడం సరికాదన్నారు.రక్షణ శాఖ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు నిర్వహించకుండా ప్రజల హక్కులను కాలరాస్తున్నారని మండి పడ్డారు.చట్టంలోని లొసుగులను ఆసరాగా చేసుకొని ఎన్నికలను నిలుపుదల చేయడమేమిటి అని ప్రశ్నించారు.చట్టము ఎవరు చుట్టము కాదని గుర్తు చేశారు.బోర్డు పరిపాలన విభాగంలో ముగ్గురు మాత్రమే పాలించటం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు.బోర్డు ఎన్నికల విషయమై బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి కూడా హైకోర్టును ఆశ్రయించిన ఫలితం లేకుండా పోతుందని తెలిపారు.బిజెపి ప్రభుత్వం చేసేటీవన్ని చీకటి చట్టాలు, చీకటి ఒప్పందాలనేనని, మాటల ప్రభుత్వమే కానీ చేతల ప్రభుత్వం కాదని విమర్శించారు.కంటోన్మెంట్ ప్రజలు భారతదేశ పౌరులు కాదా! కంటోన్మెంట్ పరిధిలో నివసించే ప్రజలు రెండువ తరగతి ప్రజల అని ప్రశ్నించారు.మీడియా సాక్షిగా చేతులు జోడించి అడుగుతున్న కంటోన్మెంట్ ప్రజల సౌలభ్యం నిమిత్తం ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర రక్షణ శాఖ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో అశోక్ గౌడ్, శ్రీనివాస్,నాగరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత మాజీ సీఎం వైఎస్ జయంతి వేడుకలు



**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి వేడుకలను మేడ్చల్ లో ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ చెక్ పోస్ట్ లో మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జయంతి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు డాక్టర్ వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మాట తప్పని,మడమ తిప్పని,ఓటమెరుగని మహానేత డాక్టర్ వైయస్ఆర్ అని కొనియాడారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు.,రైతులకు ఉచిత విద్యుత్,రైతులకు విద్యుత్ బకాయిలు మాఫీ,రైతులకు రుణాలు మాఫీ,రైతాంగానికి సరైన సమయంలో సబ్సిడీ పైన విత్తనాలు అందివ్వడం,మహిళలకు పావుల వడ్డీకి రుణాలు,వృద్ధులకు వితంతులకు అర్హులైన వారందరికీ ప్రతి నెల 200 వందల పింఛన్,వికలాంగులకు 500 వందల పింఛన్,అభయ హస్తం కింద 60 సంవత్సరాల మహిళలకు పింఛన్లు అందించినారని గుర్తు చేశారు. రెండు రూపాయలకే కిలో బియ్యం,జలయజ్ఞం పేరుతో ప్రాజెక్టులు చేపట్టి లక్షలాది ఎకరాలకు రైతాంగానికి సాగునీరు అందించారని ,108 అత్యవసర అంబులెన్స్‌లు ఏర్పాటు చేసి వందలాదిమంది నిరుపేదల ప్రాణాలు కాపాడారన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యూ ఐ ప్రధాన కార్యదర్శి మామిండ్ల రాహుల్ యాదవ్,మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దుర్గం శివ శంకర్ ముదిరాజ్,రేగు రాజు కురుమ,మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారామణ,మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ చీర్ల రమేష్ కురుమ,మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు పెంజర్ల స్వామి యాదవ్,కౌడే మహేష్ కురుమ,రొయ్యపల్లి మల్లేష్ గౌడ్,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎస్ సి సెల్ అధ్యక్షులు దండు శ్రీకాంత్ మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ, రంజిత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ బస్ డిపో బీసీ ఉద్యోగుల నూతన కమిటీ ఏర్పాటు



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ బస్ డిపో బీసీ ఉద్యోగుల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మేడ్చల్ డిపో బిసి ఉద్యోగుల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పవన్ కుమార్ గౌడ్ ప్రధాన కార్యదర్శి నిరంజన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మేడ్చల్ డిపో బీసీ ఉద్యోగుల నూతన కమిటీని ఏర్పాటు చేసుకొని నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.డిపో కార్యదర్శిగా పి శివకుమార్, అధ్యక్షులుగా టీ శ్రీనివాస్ ను అడ్వైజర్ గా శ్రీకాంత్ వర్కింగ్ ప్రెసిడెంట్లు గా గా శ్రీధర్, మధుసూదన్, పబ్లిసిటీ సెక్రటరీగా కే ఆనందకుమార్ ను ఎన్నుకున్నారు.

# అభివృద్ధి బాటలో "కంటోన్మెంట్ బోర్డు ":ఈటెల

- దేశంలోనే నెంబర్ వన్ గా మారుతున్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు: ఈటెల.
- రక్షణ మంత్రిత్వ శాఖ నుంచి వచ్చిన "303"కోట్ల రూపాయలు బోర్డు అభివృద్ధి కోసం వెచ్చిస్తున్నాం ఎంపీ.
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ కోసం మూడు భాగాలుగా "289"కోట్లు ఖర్చు అవుతున్నట్లు వెల్లడి.
- అందరి కృషి,రేపటి బోర్డు అభివృద్ధి,ఇక ప్రధాన సమస్యలు పరిష్కారం.





**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ సర్కార్ తలపెట్టిన "నాగ్ పూర్,రాజీవ్ రహదారి రోడ్డు వెడల్పులో భాగంగా రక్షణ మంత్రిత్వ శాఖ కోల్పోతున్న భూమి "24"ఎకరాలు.అందుకు నష్టపోతున్న భూమి విలువ సుమారు "303కోట్ల62లక్షల" నష్టపరిహారం ఎంఓడికి క్యాష్ అవార్డు అందజేసిన ప్రభుత్వం.ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి రక్షణ శాఖ రాజ్నాథ్ సింగ్ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన "303"కోట్లు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధి కోసం విడుదల చేసిన ఆ నిధులు. యుద్ధప్రాతిపదికన సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సిఇవో మధుకర్ నాయక్ హెచ్ఎండిఏతో సంప్రదింపులు జరిపి, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను పటిష్ఠం చేయడానికి రక్షణ మంత్రిత్వ శాఖ కేటాయించిన "303"కోట్ల రూపాయలను బోర్డు పరిధిలో నెలకొన్న డ్రైనేజీ వ్యవస్థ కోసం ఉపయోగిస్తున్నట్ల,అలాగే ఆ నిధులతో హెచ్ఎండిఏకి కాంట్రాక్టు బాధ్యతలు అప్పజెప్పతున్నట్టు కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. అదిగాక సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నెలకొన్న మౌళిక సమస్యలు పారద్రోలేందుకు ఈ నిధులు ముఖ్యంగా ఉపయోగిస్తున్నారని ఆయన అన్నారు.అలాగే 2024 లో జూబ్లీ బస్ స్టేషన్ నుండి శామీర్ పేట వరకు ఎలివేటెడ్ కారిడార్ కి కావలసిన రక్షణ శాఖ భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించిన విషయం విదితమే.అందుకు బదులుగా వచ్చిన 303 కోట్ల 62లక్షల రూపాయలు రక్షణ శాఖ కన్సాలిడేటెడ్ ఫండ్ కి జమ చేయాలని అప్పట్లో నిర్ణయించారు.కానీ కంటోన్మెంట్ బోర్డుకే ఈ డబ్బు జమచేయాలని బోర్డు తీర్మానం చేసి లేఖ రాసిన విషయం ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో కిషన్ రెడ్డి, ఈటెల కలిసి లేఖలు రాసిన విషయం వెల్లడించారు.పార్లమెంట్ లో కూడా ఈ అంశం పై మాట్లాడిన దాఖలాలు లేకపోలేవు.శామీర్ పేట ఎలివేటెడ్ కారిడార్ తో పాటు డబుల్ డెక్కర్ బ్రిడ్జి కట్టి మెట్రో, రోడ్డు ఉండేలా చూడాలని ఆయన కోరాను.కంటోన్మెంట్ బోర్డు తీర్మానం,ఎంపీ ఈటెల, కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి రాసిన లేఖలకు స్పందించి కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ 303 కోట్లు బోర్డు ఖాతాలోనే జమచేసేటట్లు నిన్న బోర్డు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కేంద్రం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిపారు. గ్రాంట్ ఎప్పుడు అందిస్తారు: దేశంలో రాష్ట్రాల పరిస్థితులు దయనీయంగా మారినప్పుడు, ఆర్థిక ఇబ్బందులు తలెత్తినప్పుడు,చివరకు ప్రభుత్వం ఉద్యోగులకు గౌరవ వేతనం కల్పించడంలో ప్రభుత్వాలు తలమునకలైనప్పుడు.కేంద్రం చొరవ తీసుకుని గ్రాంట్ లను విడుదల చేస్తుంది. కంటోన్మెంట్ కి గ్రాంట్:అసలు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఏ పరిస్థితుల్లో ఉందో నిన్న కేంద్రం అందించిన "11" కోట్ల గ్రాంట్.బోర్డు పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సంవత్సరానికి సుమారు పదకొండు కోట్ల రూపాయలు గౌరవ వేతనం పొందుతున్నారు.అంటే నెల జీతం కూడా సమకూర్చుకోలేకపోతుంది అంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.అందకనే కేంద్రం పరిధిలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఉంది కాబట్టే నిన్న బోర్డు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎంపీ ఈటెల రాజేందర్ కేంద్రం 11 కోట్ల రూపాయల గ్రాంట్ అందజేసిందని ఆయన తెలియజేయడం గమనార్హం. ఎమ్మెల్యే శ్రీ గణేష్:తెలంగాణ ప్రభుత్వం ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కోసం కేంద్ర మంత్రిత్వ శాఖ కు"303,62" కోట్ల రూపాయలు అందజేసిన విషయం విదితమే!కానీ ఆ నిధులు ఎంఓడి సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధికి ఉపయోగిస్తున్నందుకు సంతోషంగా ఉందని ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు.ఏదేమైనా పదువులు,వ్యక్తులు శాస్వతం కాదు.ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించి నా భూతో నా భవిష్యత్ జరగని అభివృద్ధి ఇప్పుడు జరుగుతున్నది అంటే చాలా శుభపరిణామం అన్నారు. అలాగే సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రజల మనస్సును గెలుచుకోనే విధంగా ముందుకు సాగుతాం అని ఆయన అన్నారు.అలాగే ఈ నిధులు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకి రావడంలో కీలక భూమిక పోషించిన సిఇవో మధుకర్ నాయక్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కలెక్టర్ సత్యప్రసాద్ ను కలిసిన తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసిసోయన్

### జగిత్యాల రెవెన్యూ డివిజన్ అధికారి మధుసూదన్ ఆధ్వర్యంలో



**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** జగిత్యాల జిల్లా తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసిసోయన్ కార్యవర్గం, జగిత్యాల ఆర్ డి ఓ మధుసూదన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేయడం జరిగినది అని జగిత్యాల జిల్లా తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసిసోయన్ అధ్యక్షులు డిప్యూటీ తహసిల్దార్ మేడిపల్లి ఆనంద్ కుమార్, కార్యదర్శి గిర్దావర్ జగిత్యాల రూరల్ చిట్యాల భూమయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్యాల తహసీల్దార్ వసంత,కోడిమ్యాల తహశీల్దార్ కిరణ్ కుమార్, మల్యాల నాయబ్ తహసీల్దార్ నీతా, గిర్దావర్ తిరుపతి, రాజారాం, సీనియర్ సహాయకులు రంగారావు, రాజేందర్ రావు, ప్రచార కార్యదర్శి పంగ రాజేశం, ఈ సి మెంబర్ రాపర్తి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శబాష్ ట్రాఫిక్ పోలీస్ అంటున్న వాహన దారులు

### - మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ ఏసిపి వెంకట్ రెడ్డి. సిఐ హనుమాన్ గౌడ్



**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న మట్టి బండరాలను జెసిబి సహాయంతో చదును చేయించి శభాష్ ట్రాఫిక్ పోలీస్ అంటూ ప్రజల ప్రశంసలను అందుకుంటున్నారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కిష్టాపూర్ 4 వ వార్డ్ లో ఇటీవల రోడ్డు కు ఇరువైపులా ఉన్న అక్రమ కట్టడాలను మున్సిపల్ అధికారులు తొలగించారు. వీటివల్ల రోడ్డుకు ఇరువైపులా మట్టి,బండరాళ్లు పేరుకు పోయి ఉండడం వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు పడడాన్ని మేడ్చల్ ట్రాఫిక్ పోలీసులు గమనించారు. దీనివల్ల వాహనదారులకు ఇబ్బందులు కలగడంతో పాటు ట్రాఫిక్ కు ఇబ్బంది కలగడాన్ని గమనించి రోడ్డుకు ఇరువైపుల పేరుకుపోయిన మట్టిని బండరాలను జెసిబి సహాయంతో చదును చేశారు. మేడ్చల్ ట్రాఫిక్ ఏసిపి వెంకట్ రెడ్డి, సీఐ హనుమాన్ గౌడ్ సమక్షంలో రోడ్డును చదను చేసి వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కాకుండా చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా ట్రాఫిక్ సజావుగా సాగడానికి బొల్లార్డ్ లను ఏర్పాటు చేశారు.

## ఇంద్రకీలాద్రిపై శాకాంబరీ ఉత్సవాలు ప్రారంభం



బెజవాడ ఇంద్రకీలాద్రిపై శాకంబరి ఉత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. దుర్గమ్మను పండ్లు, కూరగాయలు, ఆకుకూరలతో అలంకరించారు. 50 టన్నుల కూరగాయలు వినియోగించారు. శాకంబరి ఉత్సవాలు జూలై 10తో ఉత్సవాలు ముగియనున్నాయి. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రత్యేక దర్శనాలు రద్దు చేశారు.

## వైఎస్సార్‌కు జగన్ నివాళి

**కడప** దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి సందర్భంగా వైఎస్సార్ తనయుడు, వైఎస్సార్సీపీ అధినేత జగన్మోహన్రెడ్డి ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. ఆయనతో పాటు తన తల్లి విజయమ్మ నివాళి ఘటించారు. ఈ జయంతి కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, వైఎస్సార్సీపీ నేతలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వైఎస్సార్‌కు నివాళులర్పించిన వైఎస్ షర్మిలా

**కడప** మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ 76 వ జయంతి సందర్భంగా ఇడుపుల పాయ ఘాట్ వద్ద ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఘన నివాళులు అర్పించారు. షర్మిలా మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ మెమోరియల్ హైదరాబాద్ లో సైతం ఉండాలి. ఏఐసిసి అగ్రనేత సోనియా గాంధీ,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖల ద్వారా విజ్ఞప్తి చేశా. రేవంత్ రెడ్డి, వైఎస్సార్ మెమోరియల్ ఏర్పాటుపై చొరవ చూపాలని కోరుతున్ననని అన్నారు.వైఎస్సార్ ఉమ్మడి . రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా రెండు సార్లు పని చేశారు. రాష్ట్రంలో నే కాదు దేశంలోనే అధికారంలో కాంగ్రెస్ అధికారంలో రావడంలో వైఎస్సార్ కీలకం. పరిపాలన, పథకాలతో కోట్ల మందిని తాకారు. ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్, జలయజ్ఞం లాంటి పథకాలు అయన మార్క్. వైఎస్సార్ చనిపోతే ఆయన వెనకాలే 700 మంది ప్రాణాలు వదిలారు. వైఎస్సార్ జయంతులకు,వర్ధంతులకు నివాళులు అర్పించేందుకు మెమోరియల్ ఉండాలి. రేవంత్ అన్న సానుకూలంగా స్పందిస్తారని ఆశిస్తున్ననని అన్నారు.

## తిరుపతిలోవైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**తిరుపతి** తిరుపతి తుడా కార్యాలయ ప్రాంతం లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వైసిపి శ్రేణులు, కార్యకర్తలు పూలమాలలు వేసి , భారీ కేక్ ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, నగర మేయర్ శిరీష, తిరుపతి జిల్లా యూత్ ఇంచార్జ్ భూమన అభినయ్ రెడ్డి పాల్గొన్నారు.

# వైఎస్సార్ ను నా రాజకీయ గురువుగా భావిస్తున్నా

- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎం గా ప్రజలకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే: ఆది శ్రీనివాస్
- వేములవాడ తిప్పాపూర్‌లో స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు





**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు వేములవాడ తిప్పాపూర్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై, వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలల సమర్పణతో నివాళులర్పించారు. వేడుకలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, "డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు ఎనలేనివి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆయన అందించిన పథకాలు పేద ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించాయి. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, 108 అంబులెన్స్, ఉచిత విద్యుత్ వంటి చరిత్రాత్మక కార్యక్రమాలు ప్రజలకు నిజమైన ఉపయోగాన్ని చేకూర్చాయి" అన్నారు. వైఎస్‌ను తన రాజకీయ గురువిగా భావిస్తున్నానని చెప్పిన విప్, "2005లో మన వేములవాడ ప్రాంత అభివృద్ధికి ఆయన ఎన్నో కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. చందుర్తి మండలం,మల్యాల గ్రామం వద్ద 1737 కోట్లతో ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుండి కలికోట వరకు ప్రాజెక్ట్ ప్రారంభించారు. అదే తరహాలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా రూ.1000 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు," అని గుర్తు చేశారు. అంతేకాదు,వేములవాడలో రూ.9 కోట్లతో మిడ్ మానేరు డ్యాం నుండి నాంపల్లి వరకూ తాగునీటి సరఫరా, చందుర్తి చెరువు, ఫాజుల్ నగర్,రుద్రంగి రిజర్వాయర్లు పూర్తి చేయడం,ఒకేసారి నాలుగు జూనియర్ కళాశాలల మంజూరు, అగ్రహారం సైన్స్ వింగుల ఏర్పాటు వంటి అనేక అభివృద్ధి పనులకు వైఎస్ మూలస్తంభమని కొనియాడారు. ఇందిరమ్మ రాజ్య పాలనను కొనసాగిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే మార్గంలో ప్రజా పాలనను ముందుకు తీసుకెళు_న్నారని పేర్కొన్నారు."వైఎస్ఆర్ చిరకాల కోరిక అయిన రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చూడటమే మనందరి లక్ష్యం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని ఆది శ్రీనివాస్ అన్నారు.

# ఏసీబీ వలలో టాక్స్ ఆఫీసర్ సుధా

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)**హైదరాబాద్‌లో అవినీతి నిరోధక బ్యూరో (ఏసీబీ) దూకుడు పెంచింది. భారీ జీతభత్యాలు పొందుతున్నప్పటికీ అడ్డదారుల్లో లంచాలకు ఆశపడుతున్న ప్రభుత్వ అధికారుల భరతం పట్టడానికి ఏసీబీ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే మంగళవారం (జూలై 8, 2025) నాంపల్లిలోని గగన్ విహార్‌లో జరిపిన మెరుపుదాడిలో మరో అవినీతి అధికారిణి ఏసీబీ వలకు చిక్కారు. వివరాల్లోకి వెళితే మాదాపూర్ సర్కిల్ డిప్యూటీ స్టేట్ ట్యాక్స్ ఆఫీసర్‌గా పని చేస్తున్న సుధా అనే అధికారిణి లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఒక కంపెనీకి సంబంధించిన జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయడానికి వచ్చిన వ్యక్తి నుంచి ఆమె రూ.8 వేలు లంచం డిమాండ్ చేశారు

. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు, గగన్ విహార్‌లోని సుధా కార్యాలయంలో పథకం ప్రకారం దాడి చేశారు. ఫిర్యాదుదారుడి నుంచి లంచం స్వీకరిస్తుండగా సుధాను అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం.. ఆమె కార్యాలయం, నివాసంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. నిందితురాలు సుధాపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఇటీవల కాలంలో ఏసీబీకి పట్టుబడుతున్న వారిలో మహిళా అధికారులు ఎక్కువగా ఉండటం గమనార్హం, ఇది ఆందోళన కలిగించే విషయం.

### ప్రభుత్వ ఉద్యోగం చేసుకుంటూ ఇలా..

ప్రభుత్వ ఉద్యోగాలు సురక్షితమైనవి, మంచి వేతనాలు, ఇతర ప్రయోజనాలు అందించేవి. అయినప్పటికీ కొందరు అధికారులు లంచాలకు ఆశపడి తమ వృత్తి గౌరవాన్ని, భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారు. దీనికి అనేక కారణాలు ఉండవచ్చు. కొంతమందికి అడ్డదారుల్లో త్వరగా డబ్బు సంపాదించాలనే దురాశ, అధిక ఖర్చులతో కూడిన జీవనశైలిని అలవాటు చేసుకోవడం, వాటిని భరించడానికి చట్టవిరుద్ధ మార్గాలను ఎంచుకోవడం, తమను పట్టుకునే అవకాశం తక్కువ అనే భావన, వ్యవస్థలోని లొసుగులను ఇలా ఉపయోగించుకోవడం అంతే కాకుండా కొన్ని శాఖల్లో పాతుకుపోయిన అవినీతి, దానికి అలవాటు పడటం కూడా కారణం అని చెప్పవచ్చు.

### మరింత కఠిన చర్యలు..

ఇలాంటి సంఘటనలు సమాజంలో ప్రభుత్వ ఉద్యోగులపై నమ్మకాన్ని సన్నగిల్లజేస్తాయి. కష్టపడి సంపాదించిన ప్రభుత్వ ఉద్యోగాన్ని, దాని ద్వారా లభించే గౌరవాన్ని, జీతభత్యాలను పక్కన పెట్టి, కేవలం కొన్ని వేల రూపాయల లంచం కోసం భవిష్యత్తును పణంగా పెట్టడం దురదృష్టకరం. ప్రభుత్వాలు అవినీతిపై మరింత కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ఉద్యోగులలో నైతిక విలువలను పెంపొందించే కార్యక్రమాలు చేపట్టడం అత్యవసరం. ప్రజలు కూడా అవినీతిని



సహించకుండా, ధైర్యంగా ఫిర్యాదు చేయగలిగితేనే ఇలాంటి సంఘటనలను అరికట్టవచ్చు.

# భద్రాచల ఆలయ ఈ.వో రమాదేవి పై దాడి హేయం

- రాముని భూములకు రక్షణగా నిలిచిన ఆలయ ఈ.ఓ రమాదేవి పై భూ ఆక్రమణ దారుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం
- ప్రభుత్వ,ఆలయ భూములకు రక్షణగా విధులు నిర్వహించే అధికారులకు ప్రభుత్వం భద్రత కల్పించాలి
- దాడికి పాల్పడిన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకునేలా ప్రభుత్వ పెద్దలు ఒత్తిడి తేవాలి
- తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ ఎగ్జిక్యూటివ్ బ్రాంచి డిప్యూటీ కలెక్టర్ల సంఘం డిమాండ్

**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** భద్రాచలం ఆలయ ఈ.ఓ రమాదేవి పై పురుషోత్తపట్నంకు చెందిన వారు చేసిన దాడిలో ఆమె స్పృహ తప్పి ఐసీయూలో చికిత్స పొందుతున్న వివరాలు తెలిసి తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ ఎగ్జిక్యూటివ్ బ్రాంచి డిప్యూటీ కలెక్టర్ల సంఘం అవేదన వ్యక్తం చేసింది. అసోసియేషన్ అధ్యక్షుడు కె.చంద్రమోహన్,ప్రధాన కార్యదర్శి భాస్కర్ రావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో ఫోన్లో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకొని ఆందోళన వ్యక్తం చేశారు. తదుపరి ఈ.ఓ వ్యక్తిగత సిబ్బంది తో ఫోన్ ద్వారా యోగక్షేమాలు వాకబు చేశారు. ఐసీయూలో ఉన్న ఈ.ఓ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.కోర్టు తీర్పు మేరకు భద్రాచలం రాముని భూములకు ఆలయ ఈవో రక్షణగా ఉన్నారని,చట్టాన్ని ఉల్లంఘించి ఆక్రమణలు చేస్తున్న వారిని అడ్డుకున్న రమాదేవి పై దాడి చేసిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పురుషోత్తమ పట్నం భౌగోళికంగా ఆంధ్రప్రదేశ్ లో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు రాష్ట్ర ప్రభుత్వం పై దాడికి పాల్పడ్డ వారిపైన కఠిన చర్యలు తీసుకొనేలా ఒత్తిడి తీసుకొని వచ్చి అధికారులకు మనో ధైర్యం కల్పించే చర్యలు చేపట్టాలని కోరారు. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ భూములకు,దేవాలయ భూములకు రక్షణగా ఉంటున్న అధికారులకు ప్రభుత్వ పరంగా రక్షణ కల్పించాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసారు.



# కారుతో "ఢీ"కాలుకి గాయమైన పోలీస్కి

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ బోయిన్ పల్లి ప్రాంతంలో గస్తి నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుళ్లను కారుతో ఢీ కొట్టి పరారైన ఘటనలో నిందితుడిని బోయిన్ పల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. మూడు రోజుల క్రితం డైరీ ఫార్మ్ రహదారిలోని నిర్మానుష్య ప్రాంతంలో గస్తీ నిర్వహిస్తున్న బ్లూకోల్ట్ పెట్రోలింగ్ పోలీస్ కానిస్టేబుళ్ల ప్రవీణ్,చంటిలపై సంపత్ అనే వ్యక్తి కారును వేగంగా నడిపి కానిస్టేబుళ్ల ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో కానిస్టేబుల్ లకు తీవ్ర గాయాలైనట్లు బేగంపేట ఏసిపి గోపాలకృష్ణ తెలిపారు. డైరీ ఫాం ప్రాంతంలో నిర్మానుష్య ప్రదేశంలో సంపత్ అనే వ్యక్తి కారులో ఓ యువతితో ఉండడాన్ని పోలీసులు గమనించారు. యువతితో ఏకాంతంగా ఉన్న సంపత్ అనుమానాస్పదంగా కనిపించడంతో వెంటనే వారి వైపుకు ద్విచక్ర వాహనం పై వెళ్లిన పోలీసులు.ఈ క్రమంలోనే భయాందోళనకు గురైన సంపత్ కారును వేగంగా ద్విచక్ర వాహనం పైకి తీసుకువచ్చి పోలీసులను ఢీ కొట్టి అక్కడి నుండి పరారైనట్లు ఏసిపి స్పష్టం చేశారు.ఈ ఘటన పై కేసు నమోదు చేసుకున్న బోయిన్ పల్లి పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా కారు జిపిఎస్ ట్రాక్ ను గుర్తించి నిందితుడు సంపత్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.ఈ ఘటనలో గాయాలపాలైన కానిస్టేబుల్ లకు సర్జరీ చేసినట్లు ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు ఏసిపి పేర్కొన్నారు.విధినిర్వహణలో ఉన్న పోలీసుల పట్ల




అనుచితంగా వ్యవహరించిన లేక భౌతిక దాడులు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు పోలీస్ అధికారులు.బోయిన్ పల్లిలో హత్య యత్నం:బోయిన్ పల్లి ఠాణా పరిధిలో నిన్న రాత్రి సమయంలో హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు.హస్మత్ పేట్ ప్రాంతానికి చెందిన రౌడీ షీటర్ అబ్దుల్ సలాం డబ్బులు ఇవ్వాలని ఓ వ్యక్తిని కత్తితో బెదిరించి హత్యాయత్నానికి పాల్పడ్డట్లు ఏసీపీ గోపాలకృష్ణ తెలిపారు.హస్మత్ పెట్ వైన్స్ ఎదురుగా నిన్న రాత్రి అబ్దుల్ మజీద్ ను డబ్బులు ఇవ్వాలని కత్తితో బెదిరించాడని,అతను డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించడంతో కత్తితో మెడపై విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డట్లు తెలిపారు.

ఈ ఘటనలో గాయాలపాలైన అబ్దుల్ మజీదును ఆసుపత్రికి తరలించినట్లు ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. రౌడీ షీటర్ అబ్దుల్ సలాం పై గతంలోనే వివిధ ఠాణాల్లో ఆరు కేసులు ఉన్నాయని,నేరచరిత్ర కలిగిన అబ్దుల్ సలాం ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే వాడని తెలిపారు బేగంపేట ఏసిపి గోపాల కృష్ణ.

## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం లో ప్రారంభం అయిన డిప్లమా కోర్సుల కౌన్సిలింగ్

రాజేంద్రనగర్(ప్రశ్న న్యూస్) 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి వివిధ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం మంగళవారం రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వ విద్యాలయం లోని ఆడిటోరియం లో కౌన్సిలింగ్ ప్రారంభం అయిందని తెలిపారు. మొదటి సీటు కేటాయింపు పత్రాన్ని శ్రీ వర్ధన్ కి విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జి. ఈ. సి ఎచ్ విద్యాసాగర్ అందచేశారు. ఈ కార్యక్రమం లో డీన్ ఆఫ్ అగ్రికల్చర్ %ఽ% డైరెక్టర్ ఆఫ్ పాలిటెక్నిక్స్ డాక్టర్ కె. ఝాన్సీ రాణి, డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ డాక్టర్ కే బీ ఈశ్వరి, డీన్ ఆఫ్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ డాక్టర్ కే వీ రమణా రావు,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎం. మల్లారెడ్డి, ప్రొఫెసర్, ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ డాక్టర్ శ్రవణ్ కుమార్, విశ్వవిద్యాలయం వివిధ విభాగాలకి చెందిన సిబ్బంది, రాష్ట్ర ప్రభుత్వ ఎస్ సీ, ఎస్ టీ, బీ సీ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామస్తుల పోరాట ఫలితంగానే
# ప్రభుత్వ భూమిగా మారింది

- ప్రభుత్వ భూమిలో బోర్డులు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు
- సుల్తాన్ పల్లి గ్రామ ప్రజల విజయంగా భావిస్తున్నాం




**రాజేంద్రనగర్(ప్రశ్న న్యూస్)** గ్రామస్తుల పోరాటాల ఫలితంగానే ప్రభుత్వ భూమిగా మారిందని గ్రామానికి చెందిన యువ నాయకులు యాటకారి రిసిద్దేశ్వర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్ పల్లి గ్రామంలో మంగళవారం రెవిన్యూ అధికారులు గ్రామ రెవెన్యూ సర్వే పరిధిలోని 129, 142లో గల భూమి మొత్తం 25 ఎకరాల 10 గుంటలు, అయితే గతంలో కొందరు ఈ భూమి మాకు చెందుతుందంటూ కొందరు వ్యక్తులు గ్రామస్తులను చాలా రకాలుగా ఇబ్బందులు పెట్టడం జరిగిందన్నారు,ఇట్టి భూమి ప్రభుత్వ భూమి కాబట్టి గతంలో పేదలకు కూడా ఇండ్ల స్థలాలు పంపిణీ చేయడం జరిగిందని సిద్దేశ్వర్ అన్నారు. కొందరు ప్రైవేటు వ్యక్తులు ఇది మాకు చెందిన భూమి అంటూ ప్రైవేట్ వ్యక్తులు ఈ విషయంపై కోర్టుల వరకు వెళ్లడం జరిగిందని,ఈ విషయం పై వెంటనే స్పందించి గ్రామస్తులందరి సహకారంతో కోర్టు కేసుల వరకు వెళ్లి ఎక్కడ కూడా గ్రామస్తులే గెలవడం జరిగిందన్నారు, ఇటీవల సుల్తాన్ పల్లి లో సర్వేనెంబర్ 129, 142 లో గల భూమి మొత్తం ప్రభుత్వ భూమి అని తెలియడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు, రోజు ఆ ట్టి స్థలంలో రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమి అంటూ బోర్డులు పాతడం చాలా సంతోషంగా ఉందని, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని బోర్డులు ఏర్పాటు చేయడం ఇది సుల్తాన్ పల్లి గ్రామ ప్రజల విజయంగా భావిస్తున్నామని ఆయన అన్నారు. దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని సిద్దేశ్వర్ ముదిరాజ్ అన్నారు.

# క్రీడల ద్వారా పోటీ తత్వం అలవడుతుంది

- యువ నాయకులు పుంజాల మహేష్ కుమార్




రాజేంద్రనగర్(ప్రశ్న న్యూస్) క్రీడల ద్వారా పోటీ తత్వం సోదర భావం పెంపొందుతుందని యువ నాయకులు పుంజాల మహేష్ కుమార్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని సోమవారం రామంజపూర్ లో విలేజ్ ప్రీమియర్ లీగ్ ఏపీఆర్ గ్రౌండ్, శ్రీరామ్ నగర్ లో జరిగిన ఎస్ఎంసి సీజన్ వన్ రామంజపూర్ గ్రామం లో ఎర్రనికుంట ఫైనల్ లో రామంజపూర్ గ్రామం రన్నర్ ఆఫ్ గా నిలిచిందని ఆయన అన్నారు. రన్నర్ రప్ నిలిచిన రామంజపూర్ గ్రామ క్రీడాకారులకు 25వేల నగదు పారితోషికం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ మాట్లాడుతూ క్రీడలు పోటీ తత్వాన్ని ఐకమత్యాన్ని సోదర భావాన్ని పెంపొందిస్తాయని ఆయన అన్నారు. క్రీడల పోటీల్లో గెలుపోటములు సహజమని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# మృతుడు పిల్లల భవిష్యత్తు కు "మన చారిటబుల్ ట్రస్ట్" భరోసా

- తండ్రి లేని ముగ్గురు చిన్నారులకు "మన చారిటబుల్ ట్రస్ట్" ఆదరణ
- విద్యాభ్యాసం కోసం ఆర్థికసాయం అందజేత




వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ అర్బన్ మండలంలోని చింతలఠాణా ఆర్ అండ్ ఆర్ కాలనీలో నివసిస్తున్న కుర్మ నరేష్ అనే యువకుడు ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో ఆయన మరణం ఆ కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది.మృతుడు నరేష్‌కు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. తండ్రి మృతి చెందిన తర్వాత వారి చదువు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఈ విషాద వార్త తెలుసుకున్న "మన చారిటబుల్ ట్రస్ట్"సభ్యులు స్పందిస్తూ, ఆ కుటుంబానికి ప్రాథమికంగా రూ.5,000 ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో వారి విద్య కోసం తమవంతు సహాయాన్ని కొనసాగిస్తామని ట్రస్ట్ సభ్యులు హామీ ఇచ్చారు.ఈ సహాయ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు స్వయంగా పాల్గొని బాధిత కుటుంబానికి ఓదార్పునిచ్చారు.అనంతరంసహాయం అందించిన మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు మృతుని కుటుంబ సభ్యులు, స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఫిష్ వెంకట్‌కు టెన్షన్ తీరింది



టాలీవుడ్ నటుడు ఫిష్ వెంకట్ కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతున్న సంగతి తెలిసిందే. ఆసుపత్రిలో విషమ స్థితిలో ఉన్న అతడి గురించి మీడియా ఇటీవల వెలుగులోకి తెచ్చింది. అత్యవసరంగా కిడ్నీ మార్చాల్సిన పరిస్థితి తలెత్తగా.. అందుకు సరిపడా డబ్బులు లేక కుటుంబం ఇబ్బంది పడుతున్నట్లు కథనాలు వచ్చాయి. సినీ పరిశ్రమ నుంచి ఫిష్ వెంకట్‌ను ఎవ్వరూ ఆదుకోవడం లేదంటూ మీడియా పేర్కొనగా.. ప్రభాస్ అసిస్టెంట్ తమకు కాల్ చేసి సాయానికి ముందుకు వచ్చినట్లు వెంకట్ తనయురాలు ముందు ఒక వీడియోలో చెప్పింది. కానీ తర్వాతేమో ఆ కాల్ ఫేక్ అని.. ఫోన్ చేసింది ప్రభాస్ పీఏ కాదని ఆమె స్పష్టం చేసింది.మరోవైపు చిరంజీవి గతంలో సర్జరీ చేయడానికి ముందుకు రాగా.. ఒక స్నేహితుడిని నమ్మి వెంకట్ మోసపోయినట్లుగా ఆమె చెప్పింది. ఐతే సినీ రంగం నుంచి సాయం సంగతి పక్కన పెడితే.. ఫిష్ వెంకట్ ట్రీట్మెంట్ విషయంలో కుటుంబ సభ్యులకు బెంగ తీరిపోయినట్లే. ఆయన చికిత్స ఖర్చును భరించడానికి తెలంగాణ ప్రభుత్వం ముందుకు వచ్చింది. వెంకట్ విషయం తెలిసి స్వయంగా మంత్రి వాకిటి శ్రీహరి.. ఆసుపత్రికి వెళ్లి తనను పరామర్శించి వచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. వెంకట్ చికిత్సకు అయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వం భరిస్తుందని ఆయన ప్రకటించారు.

# తల్లి పాత్రలు చేస్తే తప్పేంటి ?

## టాలెంటెడ్ హీరోయిన్ ఐశ్వర్య రాజేష్



తెలుగమ్మాయి అయినా అయినప్పటికీ కోలీవుడ్ లో ఎక్కువ సినిమాలు చేసి అక్కడ మంచి గుర్తింపు తెచ్చుకుంది ఐశ్వర్య రాజేష్. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో తెలుగు ఆడియన్స్ గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఐశ్వర్య ఆ సినిమాలో వెంకటేష్ కు భార్యగా, నలుగురు పిల్లల తల్లిగా నటించి మెప్పించింది. ఐశ్వర్య వయసేమీ మరీ ఎక్కువ కాదు. ఈ ఏజ్ లో నలుగురు పిల్లల తల్లిగా నటిస్తే తర్వాత ఆఫర్లకు ఇబ్బందవుతేదేమోనని చాలా మంది ఇలాంటి పాత్రలు చేయడానికి అంతగా ఆసక్తి చూపించరు. కానీ ఐశ్వర్య మాత్రం ఆ పాత్రను ఒప్పుకోవడమే కాకుండా ఆ పాత్రలో ఒదిగిపోయి సినిమా సక్సెస్ లో కీలక పాత్ర పోషించారు. అయితే తల్లి పాత్రలు చేయడంలో తనకెలాంటి ఇబ్బంది లేదని తేల్చి చెప్పేసింది. సినీ ఇండస్ట్రీలో ఉన్న స్టీరియోటైప్ క్యారెక్టర్ లను చేయడానికి తానెప్పుడూ మొహమాట పడనని చెప్పింది. యాక్టర్లకు వయసు పరిమితి ఉండదని , మంచి నటిగా రాణించాలంటే ఎలాంటి క్యారెక్టర్‌నైనా చేయాల్సిందేనని, ఇలాంటి క్యారెక్టర్లు చేయడానికి వయసు అడ్డం కాదని, తాను చాలా సినిమాల్లో తల్లిగా నటించానంది. సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో నలుగురు పిల్లలకు తల్లిగా నటించిన తాను, ఒకవేళ ఆ సినిమాకు పార్ట్2 ఉంటే తనకు ఆరుగురు పిల్లలుంటారని డైరెక్టర్ అనిల్ తనతో చెప్పారని.. అందుకు తను ఓకే చెప్పానని చెప్పుకొచ్చింది. అమెరికాలో జరుగుతున్న తానా మహాసభలకు హాజరైన ఐశ్వర్య.. తన కెరీర్లో తన క్యారెక్టర్ సెలక్షన్ గురించి, తాను ఎలాంటి పాత్రలను చేయాలనుకుంటున్నారో అన్నదాని గురించి క్లారిటీ ఇచ్చింది.

# వాళ్లని మిస్ అవుతున్నా



నేషనల్ క్రష్ రష్మిక మందన గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. రష్మిక ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలలో నటిస్తూ ఫుల్ బిజీ బిజీగా గడుపుతున్న విషయం తెలిసిందే. రష్మిక నటించిన సినిమాలు అన్నీ కూడా బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్టుగా నిలుస్తున్నాయి. దాంతో సినిమా నిర్మాతలకు డైరెక్టర్లకు రష్మిక లక్కీ హీరోయిన్ గా మారిపోయింది. అయితే ఎంత స్టార్ హీరోయిన్ అయినా ఫ్యామిలీతో గడపాలని.. ఫ్రెండ్స్ తో ఎంజాయ్ చేయాలని ఉంటుంది కదా. అవన్నీ ఇప్పుడు ఈ భామ మిస్సవుతుందట. ఇంటికి వెళ్లి ఏడాదిన్నర అవుతోందట. అందుకే ఫ్యామిలీని తలచుకుని ఎమోషన్ అవుతోంది. ముఖ్యంగా తన చెల్లితో ఎక్కువ సమయం గడపలేకపోతున్నానని ఫీలవుతోంది.

నా చెల్లి నా కన్నా 16 ఏళ్లు చిన్నది. ఇప్పుడు తన వయసు 13. నేను తనను చాలా మిస్ అవుతున్నాను. నా కెరీర్ స్టార్ట్ అయిన దగ్గర నుంచి నేను తనను సరిగ్గా చూసుకోలేదు. నేను ఇంటికి వెళ్లి ఏడాదిన్నర అవుతుంది. మా అమ్మను, చెల్లిని చాలా మిస్ అవుతున్నాను. అలాగే నా ఫ్రెండ్స్ ను కూడా బాగా మిస్ అవుతున్నాను. ఒకప్పుడు అందరం కలిసి ట్రిప్స్ కు వెళ్లేవాళ్లం. కానీ ఇప్పుడు కుదరడం లేదు. ఏడాదిన్నరగా నేను నా స్నేహితులను చూడలేకపోయాను. మా అమ్మ ఎప్పుడూ ఒక మాట చెప్పేది వృత్తిలో రాణించాలి అంటే వ్యక్తిగత జీవితం త్యాగం చేయాలి అని. మా అమ్మకు నేను రెండింతలు కష్టపడి పని చేస్తా అని చెప్పేదాన్ని. నేను ఎప్పుడూ మీకు కొత్తదనాన్ని.. భిన్నమైనదాన్ని.. ఆసక్తికరమైన దాన్ని ఇవ్వడానికి ప్రయత్నిస్తాను. నా సినిమాలు కూడా అలా ఉండేలా సెలక్ట్ చేసుకుంటాను అంటూ చెప్పుకొచ్చింది రష్మిక. ఈ సందర్భంగా రష్మిక మాట్లాడిన మాటలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ప్రస్తుతం రష్మిక ఆయుష్మాన్ ఖురానాతో 'థామా'తో పాటు 'ది గర్ల్‌ఫ్రెండ్', 'మైసా' సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా ఉంది.

# లక్కీ ఛాన్స్ కొట్టేసిన 'కోర్ట్' శ్రీదేవి




కోర్ట్ సినిమాతో తెలుగమ్మాయి శ్రీదేవి మంచి సక్సెస్ అందుకుంది. హీరోయిన్ గా తనకు ఇదే మొదటి సినిమా. అయినా కూడా తన నటనతో ఆకట్టుకుంది. లేటెస్ట్ గా శ్రీదేవి కోలీవుడ్‌లో ఆఫర్ దక్కించుకుంది. అంటే ఇది హీరోయిన్ గా తనకు రెండో సినిమా. ఈ సినిమాకు సంబంధించి పూజా కార్యక్రమం కూడా జరిగిపోయింది. అందుకు సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఫస్ట్ మూవీతోనే ఆడియన్స్ ను మెప్పించిన ఈ తెలుగు పిల్ల.. ఇప్పుడు ఏకంగా కోలీవుడ్ లోనూ ఛాన్స్ దక్కించుకోవడంతో మంచి ఖుషీగా ఫీలవుతోంది. కోలీవుడ్ నిర్మాత కేజీఆర్ హీరోగా నటిస్తున్న సినిమాలో శ్రీదేవి హీరోయిన్ గా నటిస్తోంది. కేజీఆర్ కు నిర్మాతగా తమిళ ఇండస్ట్రీలో మంచి గుర్తింపు ఉంది. గతంలో శివకార్తికేయన్ తో హీరో, డాక్టర్, అయలాన్ సినిమాలు చేశారు. విజయ్ సేతుపతి కాపే రణసింగంతో పాటు ప్రభుదేవాతో గులేభకావలి వంటి సినిమాలను నిర్మించారు. అంతేకాకుండా కొన్ని తెలుగు సినిమాలను, బాలీవుడ్ మూవీస్ ని కూడా డిస్ట్రిబ్యూటర్ గా విడుదల చేశారు. అలాంటి వ్యక్తి పక్కన హీరోయిన్ గా ఛాన్స్ కొట్టేసిందీ యంగ్ బ్యూటీ. మరి కోలీవుడ్ లో ఎలాంటి సక్సెస్ ను అందుకుంటుందో చూడాలి.

# హాలీవుడ్ సినిమాలను నెత్తిన పెట్టుకున్నారు

మన ఇంటి బంగారం మంచిదైతే పక్కింటి మీద ఎందుకు మనసు పడతామని పెద్దలు ఊరికే అనలేదు. తెలుగు హిందీ సినిమాలు చెప్పుకోదగ్గ స్థాయిలో లేకపోవడంతో ఆడియన్స్ హాలీవుడ్ మూవీస్ ని నెత్తిన బెట్టుకుంటున్నారు. గత రెండు వారాలుగా ఇదే తంతు జరుగుతోంది. ముందు 'ఎఫ్1'కి బ్రహ్మరథం దక్కింది. ముఖ్యంగా ఏ సెంటర్స్ లో యూత్, క్లాస్ ప్రేక్షకులు హౌస్ ఫుల్స్ చేసి మరీ చూశారు. హైదరాబాద్ ప్రసాద్ మల్టీప్లెక్స్ బిగ్ స్క్రీన్ లో ఈ ఒక్క దానికే 25 వేల టికెట్లు అమ్ముడుపోవడమంటే మాటలు కాదు. రెండో వారంలోనూ చాలా చోట్ల షోలను స్టడీగా కొనసాగించడం ప్రధాన విశేషంగా చెప్పుకోవచ్చు. తర్వాత వారం రిలీజైన 'జురాసిక్ వరల్డ్ రీ బర్త్' కు నిజానికి నెగటివ్ రివ్యూలు ఎక్కువగా వచ్చాయి. అదే పాత డైనోసార్ల కథను తిప్పి తిప్పి చూపించారని విమర్శకులు గట్టిగానే తలంటారు. కట్ చేస్తే వీకెండ్ లో ఎక్కువ కలెక్షన్లు వచ్చిన సినిమా ఇదే. తెలుగు డబ్బింగ్ తో పాటు 3డి వెర్షన్ ని అందుబాటులోకి తేవడంతో పిల్లలు పెద్దలు ఎగబడ్డారు. నెక్ట్ వీక్ 'సూపర్ మ్యాన్' వస్తున్నాడు. టాలీవుడ్ స్ట్రెయిట్ రిలీజులు ఓ భామ అయ్యో రామా, 100, వర్జిన్ బాయ్స్ కు ఏమంత బజ్ లేకపోవడంతో సూపర్ మ్యాన్ అడ్వాన్స్ బుకింగ్సే మెరుగ్గా ఉన్నాయి. టాక్ యావరేజ్ వచ్చినా చాలు గాల్లో ఎగిరే సూపర్ హీరో వసూళ్లు కొల్లగొట్టేస్తాడు. దీనికి కారణం సింపుల్. తమ్ముడు, కన్నప్ప లాంటి పెద్ద సినిమాలు అంచనాలు అందుకోలేకపోవడం, కుబేర పది రోజుల తర్వాత స్లో అయిపోవడం. ఘాటీ వాయిదా పడకుండా అనుకున్న టైంకే వచ్చి ఉంటే పరిస్థితి ఇంకాస్త మెరుగ్గా ఉండేది.



# ది హంట్: ప్రధాని హత్య వెనుక కుట్ర కథ



1991 సంవత్సరం మే 21 దేశం మొత్తం ఉలిక్కిపడింది. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని తమిళనాడు శ్రీ పెరంబదూర్ లో బాంబు దాడి చేసి చంపడం ప్రపంచవ్యాప్తంగా సంచలనం రేపింది. ఇండియాలో అత్యధిక ప్రజాదరణ కలిగిన నేతల్లో ఒకరైన పొలిటీషియన్ ని అంత తేలిగ్గా హత్య చేయడం చూసి జనాలు నివ్వెరపోయారు. పోలీసుల వైఫల్యాన్ని ఎండగడుతూ పత్రికల్లో వచ్చిన కథనాలు బోలెడు. ఈ ఉదంతం మీద చాలా పుస్తకాలు వచ్చాయి. జాన్ అబ్రహం హీరోగా 'మద్రాస్ కేఫ్' అనే సినిమా వచ్చింది. అందులో రాశి ఖన్నా నటించింది. అయితే అది పరిమిత నిడివితో రాజీవ్ హత్యకు ముందు జరిగిన ఘటనల ఆధారంగా తీసిన చిత్రం. తాజాగా 'ది హంట్ – ది రాజీవ్ గాంధీ అసాసినేషన్' పేరుతో వెబ్ సిరీస్ వచ్చింది. ఎక్స్ పీఎం మర్డర్ జరిగిన వెంటనే సిబిఐ తరఫున కార్తికేయన్ నేతృత్వంలో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఒకటి విచారణ మొదలు పెడుతుంది. ఘటనా స్థలంలో దొరికిన ఒక కెమెరాతో తీసిన ఫోటల ఆధారంగా నేరం తాలూకు లోతుల్లోకి వెళ్తారు. అప్పుడే దీని వెనుక శ్రీలంకలో హక్కుల కోసం పోరాడుతున్న ఎల్టిటీఈ ఉందని తెలుస్తుంది. దీంతో తమిళనాడులో దాని సానుభూతిపరుల కోసం వేట ముమ్మరమవుతుంది. ఈ కుట్రకు రచన చేసిన శివరాసన్ బెంగళూరులో తల దాచుకుంటే అతన్ని ఎలా కనిపెట్టారనే దాని మీద ఏడు ఎపిసోడ్లు రూపొందించారు. తెలుగు ఆడియో ఉంది. ది హంట్ దర్శకుడు నగేష్ కుకునూర్. హైదరాబాద్ బ్లూస్, ఇక్బాల్, బాలీవుడ్ కాలింగ్ లాంటి ఎన్నో విలక్షణమైన సినిమాలు తీసిన అనుభవముంది. అనిరుధ్య మిత్రా రాసిన 90 డేస్ పుస్తకం ఆధారంగా ఈ సిరీస్ తెరకెక్కింది. క్లూస్ ని వెతికే తీరు, ఉగ్రవాదులను పట్టుకునే క్రమంలో ఎదురయ్యే సవాళ్లు, ఆత్మహత్యకు సిద్ధపడిన వాళ్ల వ్యూహాలను కనుక్కునే విధానం చాలా ఇంటరెస్టింగ్ గా తీశారు.

# 'ఎలీ ఇండియా' మేగజైన్ కవర్ పేజీపై నభా నటేష్



ఫేమస్ మేగజైన్ ఎలీ ఇండియా .. జూలై ఎడిషన్ కవర్ పేజీపై బ్యూటిఫుల్ టాలెంటెడ్ హీరోయిన్ నభా నటేష్ ను పబ్లిష్ చేసింది. పర్ ఫార్మెన్స్, స్క్రీన్ ప్రెజెన్స్ తో సౌత్ ఇండియన్ సినిమాలో నభా తనదైన ప్రత్యేకతను సంపాదించుకుందని ఎలీ ఇండియా మేగజైన్ కవర్ పేజీ స్టోరీలో పేర్కొంది. ఎలీ ఇండియా మేగజైన్ కవర్ పేజీపై పబ్లిష్ కావడం నభా నటేష్ కు దక్కిన మరో గౌరవమనే చెప్పాలి. ఈమధ్యనే నభా 'స్టైల్ ఐకాన్ ఆఫ్ ది ఇయర్' గా ఔట్ లుక్ అవార్డ్ గెల్చుకుంది. నభా లేటేస్ట్ గా తెలుగులో బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా మూవీస్ చేస్తోంది. నిఖిల్ హీరోగా నటిస్తున్న స్వయంభు మూవీలో నభా నటేష్ హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ లో ఉంది. అలాగే నాగబంధం అనే పాన్ ఇండియా మూవీలోనూ నటిస్తోంది. ఈ రెండు చిత్రాలతో నభా నటేష్ మరోసారి అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. మరికొన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ ఆమె ఖాతాలో ఉన్నాయి.

# గుండెపోటుతో మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- మృతుడు ప్రసాద్ కుటుంబానికి టీయూడబ్ల్యూజే హెచ్- 143 అండగా ఉంటుంది
- సంతాప సభలో రాష్ట్ర ఉపాధ్యక్షులు : లాయక్ పాషా



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన టీవీ 9 రిపోర్టర్ గర్దాస్ ప్రసాద్ ఇటీవలే గుండెపోటుతో మృతి చెందారు. కడు పేదరికంతో కొట్టుమిట్టాడుతున్న పేద జర్నలిస్టు కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం వేములవాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం లాయక్ పాషా మాట్లాడుతూ జర్నలిజాన్ని వృత్తిగా ఎన్నుకొని జీవనాన్ని కొనసాగిస్తున్న ప్రసాద్ అకాల మరణం జర్నలిస్టులోకానికి తీరని లోటన్నారు. మృతుడు ప్రసాద్ కుటుంబాన్ని ప్రభుత్వం, టీవీ9 యాజమాన్యం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కోరారు. నిలువ నీడలేని ప్రసాద్ కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ను వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మీడియా అకాడమీ ద్వారా తక్షణమే లక్ష రూపాయల సహాయం,మృతుడి భార్యకు పెన్షన్ సౌకర్యాన్ని కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.మృతుడి కుటుంబానికి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అల్లం నారాయణ,మారుతి సాగర్ ల ఆధ్వర్యంలో అండగా నిలుస్తామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షులు రేగుల రాము, టెంజు జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నరసయ్య, ప్రధాన కార్యదర్శి జితేందర్ రావు లతోపాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి విజయ సంబరాలు



**మంథని( ప్రశ్న న్యూస్)** మంథని మండలంలోని గౌతమి మండల సమైక్య ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం ఉపాధి పొందిన మహిళలు విజయ సంబరాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిర మహిళా శక్తి ద్వారా రుణాలు పొంది స్వయం ఉపాధి పొందుతూ విజయాలు సాధించిన సంఘ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం ఫైనాన్స్ రమణ, ఏపీఎం, సీసీలు, వివో అధ్యక్షులు, వివో ఏలు పాల్గొన్నారు.

# వైయస్సార్ ఘాట్ వద్ద అంజలి ఘటించిన తిరుపతి జిల్లా కాంగ్రెస్ శ్రేణులు



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సందర్భంగా ఇడువులపాయ, వైయస్సార్ ఘాట్ వద్ద పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి తో కలిసి నివాళులర్పించడం జరిగినది.డిసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఏనలేని సేవ చేశారని,పేద ప్రజల బాంధవుడు అని,కాంగ్రెస్ పార్టీ అంటే వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని, వైయస్ రాజశేఖర్ రెడ్డి అంటే కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, జలయజ్ఞం, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, వంటి ఎన్నో గొప్ప కార్యక్రమాలను అమలు చేసినటువంటి మహనీయుడు రాజశేఖర్ రెడ్డి ని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, నెల్లూరు జిల్లా ఇంచార్జ్ మాంగాటి గోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిందర్,జిల్లా ఉపాధ్యక్షులు శబరి రాజన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో పలు షాపుల మీద

# సోదాలు వన్ టౌన్ సిఐ



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** శ్రీకాళహస్తిలో నాడు సేఫ్ క్యాంపస్ కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి పట్టణం, దర్గా మిట్ట లో ఉన్న గవర్నమెంట్ జడ్పీ బాయ్స్ హై స్కూల్ పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి చిల్లర దుకాణాలలో సోదాలు నిర్వహించగా ఆయా షాపుల నందు బీడీలు మరియు సిగరెట్లు ఉన్నట్లు గుర్తించడం జరిగినది. వన్ టౌన్ సిఐ గోపి తదుపరి కానిస్టేబుల్ ట్రాఫిక్ సిఐ ఎస్సై పలు దుకాణాలు తనిఖీలు చేసినారు ఈ విధముగా టొబాకో ఉత్పత్తులను అమ్మడం నేరమని సంబంధిత షాప్ యజమానులకు తెలియపరచి వారికి సెక్షన్ ఆర్.బి అఫ్ కాట్పా యాక్ట్ క్రింద ఎనిమిది చాలానాలు విధించడం జరిగినది. సిఐ, వన్ టౌన్ శ్రీకాళహస్తి.

# దివంగత నేత వై యస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకొని



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శిడాక్టర్. ఎస్.బత్తైయ్య నాయుడు ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘన నివాళులర్పించారు. బత్తైయ్య నాయుడు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి చేసిన ప్రజాహిత అభివృద్ధి కార్యక్రమాలు ఆరోగ్యశ్రీ కార్డు, మహిళలకు పావలావడ్డీ , ఇందిరమ్మ ఇల్లులు తదితర పథకాలతో కాంగ్రెస్ పార్టీ కి 2003లో పాదయాత్ర చేసి బడుగు, బలహీన, దళిత, వ్యవసాయ రైతులు తదితర ప్రజలతో మమేకమై వారి సాధక బాధకాలు తెలుసుకొని 2004 ఎన్నికలలో ఘన విజయాన్ని సాధించారు.తదుపరి 2009 లో రెండవసారి ఎన్నికలలో కూడా విజయాన్ని సాధించారు. తదుపరి మూడు నెలలకే హెలికాప్టర్ ప్రమాదంలో ఆయన మరణించడం జరిగింది. ఆయన లేకపోవడం కాంగ్రెస్ పార్టీకి, పేద ,బడుగు, బలహీన, దళిత తదితర సామాజికలకు తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎస్ .బత్తైయ్య నాయుడు సంతాపం తెలియజేశారు.

# తెలంగాణా రాష్ట్ర భాజపా అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు కీ ఘన సుస్వాగతం



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** భారతీయ జనతా పార్టీ తెలంగాణా రాష్ట్ర నూతన అధ్యక్షులు నరపరాజు రామచంద్ర రావు ని బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు,రాష్ట్ర కార్యదర్శి,శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి కలసి ఘనంగా స్వాగతం పలికారు.రాష్ట్ర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శ్రీవారి ఆశీస్సులు కోసం తిరుమల దర్శనానికి వచ్చిన ఆయనకు తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం నందు కలంకారి దుశ్శాలవులతో సత్కరించి,ఘనంగా స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్ళడం జరిగినది. దారి మధ్యలో తిరుపతి లో ఉన్న కుభేర హొటల్ నందు జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నూతన అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు ని బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు అందరూ కలిసి సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు,రాష్ట్ర కార్యదర్శి,అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి,జిల్లా ప్రధానకార్యదర్శి వర ప్రసాద్,పెనుబాల చంద్రశేఖర్ బిజెపి జిల్లా కార్యదర్శి,అసెంబ్లీ పార్టీ కో కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి,డాక్టరు నరేష్,మండల అధ్యక్షులు బాగీర్తి వెంకటేష్,ప్రేమ్ రెడ్డి, నాగరాజు,గోవర్ధన్, గిరిధర్ సాయి,దట్టం బాలు, హరి, నానీ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 జయంతి వేడుకలు



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** శ్రీకాళహస్తి పట్టణంలో వైయస్సార్ సర్కిల్ వద్ద ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 జయంతి వేడుకలను శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనలతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సందర్భంగా శ్రీకాళహస్తి వైయస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ కలిసి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నాం ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి కేక్ కట్ చేసి పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. వైయస్ రాజశేఖర్ రెడ్డి భౌతికంగా దూరమైన ఆయన ఏ విధమైన ఆశయాలతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశారు మనందరికీ కూడా తెలుసు. ప్రతి నిరుపేదిక ఉండడానికి ఇల్లు, పేదలకు ఆరోగ్యశ్రీ పథకం, రైతులకు ఉచిత కరెంటు, అదేవిధంగా విద్యార్థులకు చదువుకునే దానికి ఫీజు రీయింబర్స్, మహిళలకు వడ్డీ లేని రుణాలు,పథకాలన్నీటిని కూడా ప్రవేశపెట్టారు అదేవిధంగా ప్రతి పేదవాడికి కూడా అందుబాటు 108 అంబులెన్స్ కూడా అందుబాటులో తీసుకొచ్చారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పెద్ది పేదవాడి మనస చిరస్థాయిగా నిలిచిపోయినారు. అదేవిధంగా ముస్లింలకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తెలియజేస్తున్నాను. అటువంటి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘనంగా నిర్వహిస్తామని తెలియజేశారు. అదేవిధంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా అనేక పథకాలను నవరత్నాలు ద్వార పథకాలను తీసుకొచ్చి.అనేకమంది లబ్ధిదారులకు అందించినారు. ఈ రాజకీయాల్లో గెలుపు ఓటమి అనేది శాశ్వతం కాదు ఏదో కారణాలు అయ్యిండొచ్చు కానీ ఓటమిపాలైనా కూడా వైయస్సార్సీపి కార్యకర్తల్లో నాయకులు కానీ ధైర్యం ఎక్కడ కూడా కోల్పోలేదని ప్రతి పార్టీ యొక్క కార్యక్రమాలలో అనునిత్యం పాల్గొంటున్నారు అంటే ఒకే ఒక్క ధైర్యం అది డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమానికి విజయవంతం చేసినందుకు వైయస్సార్సీపి నాయకులకు కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము.ఈ కార్యక్రమంలో ఉన్నం వాసుదేవ నాయుడు, చంద్రయ్య నాయుడు, షేక్ సిరాజ్ బాషా,పఠాన్ ఫరీద్,శివ యాదవ్, పగడాల రాజు,శ్రీవారి సురేష్, కంటా ఉదయ్ కుమార్ ,గోర,బాలిశెట్టి చంద్రశేఖర్, సాధన మున్నా రాయల్, బుల్లెట్ జయశ్యామ్,,డాక్టర్ శంకర్,కొల్లూరు హరినాథ్ నాయుడు, ముగరాల గణేష్,కోగిల సుబ్రహ్మణ్యం ,భాస్కర్ ముదిరాజ్,చలా జయరామయ్య, పెరుమాళ్ చౌదరి, వేలూరు రమేష్, వల్లం గోపి, పెరుమాళ్ రెడ్డి, పసల సురేష్, సుధాకర్, రాజేంద్ర,ఆర్కాడ్ శంకర్,పులి రామచంద్ర, ఆరిఫ్, రాజా ముదిరాజ్, మాభాష, బాబు మల్లెంభాకం మునికృష్ణారెడ్డి,ఉన్నం సునీల్ నాయుడు, జూమ్లేష,జయ కృష్ణ రెడ్డి,సుబ్రహ్మణ్యం రెడ్డి, చింత రాజేంద్ర, వీరేంద్ర, జగదీశ్వరయ్య, సాయిబాబా నాయుడు, సుదర్శన్ రావు, గున్నయ్య, మునిరత్నం, బాల ప్రసాద్, ముని రాజా, సర్పంచ్ సుబ్రహ్మణ్యం నాయుడు, సర్పంచ్ అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, సుబ్రమణ్యం, గంగాధర్, రఘురామయ్య , కన్నలి భాస్కర్ రెడ్డి, వీరాస్వామి, విజయ్ కుమార్ రెడ్డి సునీత సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్‌కు దీటైన బోధన జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్: భూమయ్య



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** బోయినిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కోను భూమయ్య మాట్లాడుతూ, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే దిశగా పనిచేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ పాఠశాలల స్థాయిలోనే బోధన అందిస్తున్నామని తెలిపారు. దాతలు ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ చేయగా, బాసర ఐఐటీకి ఎంపికైన కావ్యను ఘనంగా సన్మానించి, అభినందించారు.

# పురుషోత్తపట్నం భూముల పరిరక్షణలో అధికారులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు: కూరగాయల శ్రీనివాస్



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)**భద్రాచలం పట్టణానికి చెందిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి చెందిన పురుషోత్తపట్నం గ్రామంలో ఉన్న దేవస్థాన భూములను పరిరక్షించేందుకు వెళ్లిన వేములవాడ ఆలయ కార్యనిర్వహణాధికారి రమాదేవి,ఆలయ అర్చకులు, సిబ్బందిపై జరిగిన దాడిని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఉద్యోగుల యూనియన్ తీవ్రంగా ఖండించింది.ఈ ఘటనపై ఆందోళన వ్యక్తం చేస్తూ యూనియన్ నేతలు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులపై ఇటువంటి దాడులు జరగడం బాధాకరమని తెలిపారు. ఆలయ భూముల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న అధికారులకు ఇది తీవ్ర నిరుత్సాహాన్ని కలిగించే పరిణామమని ఆవేదన వ్యక్తం చేశారు.దాడికి పాల్పడిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే భూముల పరిరక్షణ కోసం పని చేస్తున్న అధికారులకు, సిబ్బందికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కూరగాయల శ్రీనివాస్, ఏ ఈఓలు,పర్యవేక్షకులు, అర్చకులు, ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది,వేద పండితులు, మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష,జరిమానా తప్పదు: ఇన్స్పెక్టర్ కృష్ణ



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 27 మంది మందు బాబులు పట్టుబడగా వారిని సిరిసిల్ల పోలీసులు మంగళవారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 24 మందికి ఒక్కొక్కరికి 1000/- రూపాయలు, ముగ్గురిలో ఒక్కొక్కరికి 1500/- జరిమానా,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన 13మందిలో ఒక్కొక్కరికి 1000/- రూపాయలు జరిమానా విధిస్తు మేజిస్ట్రేట్ జయశ్రీ తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన మందు బాబులకు సిరిసిల్ల ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ దిలీప్ ఆధ్వర్యంలో మందుబాబులకు ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు,వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మట్టి టిప్పర్ల వద్ద అక్రమ వసూళ్లు

## ఇద్దరు రిపోర్టర్ల పై కేసు నమోదు చేసిన పోలీసులు



ఎల్లారెడ్డిపేట (ప్రశ్న న్యూస్) రాజన్నపేట గ్రామానికి చెందిన ఉడుగుల సురేందర్ కు ఉన్న రెండు టిప్పర్లలో మట్టిని నింపుకొని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ స్కూల్ వద్ద పోస్తుండగా అది చూసిన రిపోర్టర్లు శ్రీ రామోజీ ప్రవీణ్, ఒగ్గు బాలరాజు యాదవ్ మట్టి తరలించడానికి సురేందర్ కు పర్మిషన్ లేదని పేపర్లో రాయకుండా ఉండడానికి అతని వద్ద పదివేల రూపాయలు తీసుకున్నారు. మరుసటి రోజు మట్టిని కొట్టడానికి 30 వేల రూపాయలు ఎల్లారెడ్డిపేట తహశీల్దార్ అడుగుతున్నారని చెప్పి అతనిని ఇబ్బందులకు గురిచేసి తహశీల్దార్ పై అసత్య ప్రచారం చేసిన రిపోర్టర్లు ప్రవీణ్, ఒగ్గు బాలరాజు యాదవులపై తహశీల్దార్ సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అధికారుల పేర్లు చెప్పి అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి అన్నారు. తనపై అసత్య ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎల్లారెడ్డిపేట తహశీల్దార్ సుజాత హెచ్చరించారు.

# అక్రమ నిర్మాణాల పై పత్రికల్లో కథనాలు వచ్చిన చర్యలు తీసుకోరా

- అక్రమ నిర్మాణాలపై డిప్యూటీ కమిషనర్ల మౌనం ఎందుకు
- ఏసీపీలు డిసిలు అక్రమ నిర్మాణాన్ని ప్రోత్సహిస్తే ఇక చర్యలు తీసుకునేది ఎవరు
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అధికారులపై కమిషనర్ చర్యలు తీసుకోరా
- వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న అవినీతి అధికారులపై చర్యలేవి.?










**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్)** జిహెచ్ఎంసి అంటేనే అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారింది. అందులో టౌన్ ప్లానింగ్ విభాగం నెంబర్ వన్ స్థాయికి చేరుకుంది. ఎందుకంటే జిహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్లు అక్రమ నిర్మాణాలను కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం చెందారు. కిందిస్థాయి అధికారుల, సిబ్బంది అవినీతిని అరికట్టడంలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. పత్రికలో కథనాలు వచ్చిన డోంట్ కేర్ అంటూ ఏసిపిలు, డిసిలు అక్రమాలను ప్రోత్సహిస్తున్నారు. అయిన ఉన్నత అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో తిలాపాపం తలా పిడికెడు అన్నట్లుగా మామూళ్ల వాటాలో అందరి హస్తము ఉందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అందుకోసమే జిహెచ్ఎంసి పరిధిలో పుట్టగొడుగుల అక్రమ నిర్మాణాలు పుట్టుకొస్తున్న విజిలెన్స్ విభాగము జిహెచ్ఎంసి కమిషనర్ జోనల్ కమిషనర్లు చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉప్పల్ సర్కిల్ పరిధిలో అక్రమాలు జరుగుతున్నాయని స్థానికులు ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు కు ఫిర్యాదు చేసిన వాటి పై చర్యలు తీసుకోవడం లేదని ఫోన్ చేసిన ఫోన్ మాట్లాడకుండా సమాధానం ఇవ్వడంలేదని అక్రమ నిర్మాణాలకు ఉప్పల్ సర్కిల్ అధికారులు వత్తాసు పలుకుతున్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.దినపత్రికల్లో స్థానికులు అక్రమ నిర్మాణాల పై ఫిర్యాదు వచ్చేసినా వాటిపై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని, హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ లో రిషి టాలెంట్ స్కూల్ ప్రక్కన నిర్మిస్తున్న ఈ నిర్మాణానికి సెట్ బ్యాక్ లేకుండా ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్నారని స్థానికులు టౌన్ ప్లానింగ్ అధికారులకు చైన్ మెన్ కు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని, అక్రమ నిర్మాణం చేపడుతున్న నిర్మాణం పై టౌన్ ప్లానింగ్ అధికారులకు కావలసినది ముట్ట చెప్పారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఉప్పల్ సర్కిల్లో పరిధిలో అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్న అధికారుల పై చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రమాలకు వత్తాసు పలుకుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి గండి కొడుతూ వాళ్ళ జేబులు నింపుకుంటున్న అధికారుల పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# రహదారుల అక్రమణతో జఠిలమైన ట్రాఫిక్ సమస్య

- ప్రభుత్వానికి పట్టని నగర సమస్యలు - భాధ్యత మరిచిన జీహెచ్ఎంసీ
- ట్రాఫిక్ కు బ్రాండ్ గా మారిన మహనగరం - చేతులెత్తేసిన ట్రాఫిక్ పోలీస్
- అస్తవ్యస్థంగా మారిన ట్రాఫిక్ - మసకబారుతున్న నగర ప్రతిష్ట
- సమస్యను గాలికి వదిలి కెమెరాలతో కూడళ్లకే పరిమితమైన ట్రాఫిక్ సిబ్బంది
- జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీసింగ్ యంత్రాంగం సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలి
- ట్రాఫిక్ సిబ్బంది కెమెరాలు వీడి సమస్యపై దృష్టి సారించాలి





హైదరాబాద్(ప్రశ్న న్యూస్) రహదారులను ఆక్రమించి బాహటంగా పూట్ పాత్ దందాలు నిర్వహించుకుంటుండడంతో వాహణదారులు, పాధాచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుచున్నారు. నగరంలో అక్రమంగా రోడ్లను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తప్పవనే హెచ్చరికలు కేవలం ప్రకటనలకే పరిమితమవడం గమనార్హం. ముఖ్యంగా రోడ్డు ఆక్రమణలతో తలెత్తే సమస్యలపై లోతుగా అధ్యయనం చేసి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాల్సి అధికారులే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంతో సమస్య మరింత జఠిలమవుతుంది. ఇటీవల నగరంలో ట్రాఫిక్ సమస్య మరింత అధ్వాన్నంగా మారింది. రోడ్లపై తమ ఇష్టానుసారం తమ వాహణాలను నడుపుతు తోటి వాహణధారులకు తీవ్ర ఇబ్బందులను సృష్టిస్తున్నను ట్రాఫిక్ పోలీసులకు సోయిలేదు. ముఖ్యంగా ఆటోవాలాలు, ద్విచక్ర వాహణధారులు ట్రాఫిక్ నిబందనలను అతిక్రమించి రోడ్లపై తమ ఇష్టానుసారం వాహణాలను నడుపుచు స్వైర్యవిహారం చేస్తున్నను పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు కెమెరా పర్సన్ ల అవతారమెత్తి ప్రభుత్వానికి ఆర్థిక వనరులను సమకూర్చడంలో తీవ్రంగా శ్రమిస్తున్నారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే కార్యక్రమంలో భాగంగా రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాక సమస్యపె వారికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. ఎంతో వేగంగా అభివృద్ది చెందుతు విశ్వనగరంగా దూసుకెళ్తున్న హైదరాబాద్ మహనగరం ట్రాఫిక్ సమస్యకు బ్రాండ్ గా మారి నగర ప్రతిష్ట మసకబారే పరిస్థితులు దాపురించాయి. దీనంతటికి కారణం ప్రభుత్వ ఉధాసీన వైకరి కాగా అధికారుల నిర్లక్ష్యంమే ప్రధాన కారణం. ప్రజలు వారి అవసరాల నిమిత్తం బయటికి వెళ్ళాలంటేనే జంకుతున్నారని, రోడ్లను ఆక్రమించి వ్యాపారులు చేయడంతో వాహనదారులు, సాధారణ ప్రజలు, బాటసారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దుకాణదారులు, చిరు వ్యాపారులు ట్రాఫిక్ నిబందనలను అతిక్రమించి రోడ్లపై చేసే వ్యాపారాలను పూర్తి స్థాయిలో అరికట్టి రోడ్డుకిరువైపులా ఉండే సమస్యలు సృష్టించడం మరో ప్రధాన కారణం. ట్రాపిక్ పోలీసులు, జీఎచ్ఎంసీ అధికారులు కలిసి సంయుక్తంగా సమస్య జఠిలంగా ఉన్న ప్రాంతాలలో రోడ్డు ఆక్రమణలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఆక్రమణలకు పాల్పడుచున్న వ్యాపారులు, దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు. వేగంగా అభివృద్ది చెందుతు దూసుకు పోతున్న మహనగరంలో రోడ్ల ఆక్రమణలతో ట్రాఫిక్ సమస్య జఠిలంగా మారింది. దీనికి తోడు రోడ్ల పరిస్థితి అత్యంత దయానీయంగా మారింది. గత కొన్ని సంవత్సరాలుగా మరమత్తులు లేని కారణంగా నగర మంతా వెతికినను కనీసం గుంతలు లేకుండ వంద మీటర్ల రోడ్డు దొరకడం గగనమే. ఇలాంటి రోడ్లపై ప్రయాణం నరకప్రాయంగా మారడం ఒక తంతైతే, గతంలో ట్రాఫిక్ సమస్యను పటిస్థవంతంగా నియంత్రించిన సిగ్నలింగ్ సిస్టం స్థానంలో యూటర్న్ సిస్టం తేవడంతో సమస్య దుర్భరంగా మారింది. నగరం లో జనసాంద్రత ఉన్న కొన్ని ప్రాంతాలలో యూటర్న్ ల వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తడమే కాక ప్రమాధాల బారిన పడి ఎందరో ప్రాణాలు సైతం గాలిలో కలిసి పోతున్నాయి.

పూట్ పాత్ లను కేవలం పాధాచారుల కోసం వినియోగించినచో సమస్యకు సగం పరిష్కారం లభిస్తుందనడం అనుమానం లేదు. ఇక నగరం ట్రాఫిక్ సిబ్బంది అతిఉత్సాహంతో రోడ్ల డైవర్షన్లతో

## సమస్య పట్టని ట్రాఫిక్ పోలీసులు

నగరంలో ట్రాఫిక్ సమస్య జఠిలంగా ఉండే ప్రాతాలపై అధికారులు తగు చర్యలు తీసుకుంటే సమస్య ఇంత దూరం వచ్చేది కాదు.

ట్రాఫిక్ చక్రబందంలో చిక్కుకొని గంటల తరబడి నిరీక్షిస్తున్నను ఇది తమ పనికాదు, కేవలం ఫోటోలు తీయడమే తమ కర్తవ్యంగా భావించి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ట్రాఫిక్ పోలీసుల పనితీరు మారాల్సి ఉంది. కేవలం కూడళ్ళలో గుపులు గుంపులుగా తిష్టావేసి కెమెరాలతో ఫోటోలు తీయడం మాని ట్రాఫిక్ సమస్యను సృష్టిస్తున్న వారిపై ట్రాఫిక్ నిబందనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటే సమస్యకు పరిష్కారం దొరకడం తేలికే అవుతుంది.

అలాగే సీసీ కెమెరాల ఆధారంగా రోడ్ల ఆక్రమణలు, ట్రాఫిక్ కు అంతరాయం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## రోడ్ల ఆక్రమణలపై జీఎచ్ఎంసీ భాద్యతెంతా

నగరంలో విస్తరిస్తున్న పూట్ పాత్ ల ఆక్రమణ, వీదీ వ్యాపారాలపై కొరడా జూల్పించాల్సిన జీఎచ్ఎంసీ అధికారుల ఉధాసీన వైఖరి నగర ప్రజలకు శాఫంగా పరిణమించింది. సరైన ప్రణాళికలు రూపొందించుకొని వాటిని పటిష్టంగా అమలు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమైన్నారు. క్షేత్రస్థాయులో సరైన పర్యవేక్షణ కరువవడంతో కబ్జాధారులకు వరంగా మారింది. అప్పుడప్పుడు ముక్తసరిగా అకస్మిక తనికీల పేరున గుట్టుగా లబ్ధిదారులకు ముందస్తు సమాచారం ఇచ్చి ఆయా ప్రాంతాలలో తనికీల పేరున హడావిడి సృష్టించడం షరా మాములుగా మారింది. రోడ్ల అక్రమణలు, పూట్ పాత్ దందాలు, ట్రాఫిక్ సమస్యపై జీఎచ్ఎంసీ, పోలీస్ శాఖా సంయుక్తంగా క్షేత్రస్థాయిలో ప్రణాళికబద్దంగా ముందడుగు వేసి సమస్యకు పరిష్కారం చూపాలని ప్రజలు కోరుచున్నారు.

# వ్యాపార సంస్థలకు హైడ్రా జలక్

- భవనాలపై ఉన్న హోర్డింగ్ల తొలగింపు







**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ పట్టణంలోని పలు వ్యాపార సంస్థలకు హైడ్రా అధికారులు జలక్ ఇచ్చారు. వ్యాపార సంస్థల భవనాలపై ఉన్న హోర్డింగ్స్ ను తొలగించారు. మేడ్చల్ పట్టణంలోని బజాజ్ ఎలక్ట్రానిక్స్ భవనం, కైలాస్ గ్రాండ్ భవనం పై ఉన్న హోర్డింగ్స్ ను హైడ్రా అధికారులు తొలగించారు. ప్రమాదకరంగా ఉన్న హోర్డింగ్స్ తొలగించాలని హైడ్రాధికారులు బజాజ్ ఎలక్ట్రానిక్స్ వారికి, కైలాస్ గ్రాండ్ సంస్థలను ఆదేశించారు. కైలాస్ గ్రాండ్ భవనానికి ఉన్న వ్యాపార హోర్డింగ్ ను సోమవారం సాయంత్రం తొలగించగా బజాజ్ ఎలక్ట్రానిక్స్ వారు మంగళవారం సాయంత్రం తొలగించారు. ఈ వ్యాపార హోర్డింగ్స్ సైతం అనుమతులు తీసుకోవాల్సి ఉండగా ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే హోర్డింగ్స్ నిర్మించ ఏర్పాటు చేయడం.. అవి ప్రమాదకరంగా ఉండడం. హైడ్రాధికారులకు ఫిర్యాదులు వెళ్లడంతో వారు ప్రమాదకరంగా ఉన్న హోర్డింగ్స్ ను తొలగించారు.

# నువ్వు నిజంగా డమ్మీవి కాకపోతే.. ఆ పని చేయి

- బీజేపీ చీఫ్ కు రాజాసింగ్ సవాల్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుకు ఎమ్మెల్యే రాజసింగ్ సవాల్ విసిరారు. రామచందర్ రావు తాను డమ్మీని కాదు.. మమ్మీనీ.. డాడీని అనే స్టేట్మెంట్ ఇచ్చారని గుర్తు చేశారు. డమ్మీ కాదని నిరూపించుకునేందుకు రామచందర్ రావు కు మంచి అవకాశం దొరికిందన్నారు. ఓవైసీ కి చెందిన ఫాతిమా కాలేజ్ పై లీగల్ టీమ్ ను ఏర్పాటు చేయాలని ఆయనకు సూచించారు. లీగల్ టీమ్ తో హై కోర్టులో పిటిషన్ దాఖలు చేసి ఫాతిమా కాలేజీ కూల్చేందుకు కొట్లాడాలన్నారు. హైడ్రా వల్ల అనేక పేద కుటుంబాలు రోడ్ల పాలయ్యాయన్నారు. పేదలకు ఒక న్యాయం, ఫాతిమా కాలేజ్ కు మరో న్యాయమా.? అని హైడ్రా ను ప్రశ్నించారు. రంగనాథ్ కు ఫాతిమా కాలేజ్ ను కూల్చడానికి ధైర్యం చాలడం లేదా.? అని ప్రశ్నించారు.

# కబ్జా కోరల్లో నర్కుడలో ఫిరంగినాల

- చారిత్రక ప్రాధాన్యత కలిగిన కాలువ కనుమరుగు
- కబ్జా కోరల్లో చిక్కి విలవిలలాడుతున్న పట్టింపేది.?



రాజేంద్రనగర్(ప్రశ్న న్యూస్) ఎంతో చారిత్రక ప్రాధాన్యత కలిగిన కాలువ వేలాది ఎకరాలకు నీరు అందించి అక్కడి భూములను సస్యశ్యామలంగా మార్చిన ఫిరంగినాల కాలువ నేడు కబ్జా కోరల్లో చిక్కి విలవిలలాడుతుంది, రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక మండల పరిధిలోని ఎంతో చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఫిరంగినాల నేడు కబ్జా కోరల్లో చిక్కివెలవిలలాడుతుంది. గతంలో సాగునీటి అవసరాల కోసం అప్పటి నిజాం ప్రభువు నిర్మించిన ఫిరంగినాల వేలాది భూములను సస్యశ్యామలం చేసిన నాలా నేడు కబ్జా కోరల్లో చిక్కి శిథిలమై తన ఆనవాళ్లు కోల్పోతుంది, మండల పరిధిలోని నర్కుడ గ్రామ రెవెన్యూ పరిధిలో ఫిరంగినాలను కొందరు వ్యక్తులు యదేచ్ఛగా కబ్జా చేసి ఫ్రీ కాస్ట్ నిర్మాణాలు చేపడుతున్నా, అటు రెవెన్యూ అధికారులు నేటిపారుదల అధికారులు మాత్రం కన్నెత్తి చూడకపోవడం ప్రశ్నార్థకంగా మారింది. ఫిరంగినాల కరకట్ట ఆక్రమించి అక్రమంగా కబ్జా కు గురి చేస్తున్నారని ఫిర్యాదులు అందినప్పటికీ రెవిన్యూ నీటిపారుదల అధికారులు వచ్చి తూతూ మంత్రంగా చర్యలు చేపట్టి వెళ్లిపోవడం దేనికి నిదర్శనమని స్థానికులు వాపోతున్నారు. నర్కూడ గ్రామ రెవెన్యూ లో మండల రెవెన్యూ అధికారులకు ఫిరంగినాలపై అక్రమ నిర్మాణాలపై ఇచ్చిన ఫిర్యాదుల మేరకు ఇటీవల అట్టి స్థలానికి వెళ్లి పరిశీలించి తూతూ మంత్రంగా చర్యలు చేపట్టి వెళ్లిపోయారని గ్రామస్తులు తెలిపారు. అధికారులు భవిష్యత్ తరాలకు ఉపయోగపడే వనరులను కాపాడుకోవాలని వాటి విషయంలో అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588